



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 95 ది.16-6-2024 విజయవాడ ఆదివారం పేజీలు : 8 వెల : రూ.1/- ఎడిటర్ : వీర్ల శ్రీ రామ్ యాదవ్


## జూలై 1, 2, 3 తేదీల్లో విశాఖలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ, సమితి సమావేశాలు

**విజయవాడ, జూన్ 15 (వార్తాప్రభ) :** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జూలై నెల 1వ తేదీన, రాష్ట్ర సమితి సమావేశం జూలై 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. కార్యవర్గ సమావేశం జూలై 1వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమవుతుందని, అలాగే రాష్ట్ర సమితి సమావేశం జూలై 2వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై 3వ తేదీ కూడా కొనసాగుతుందన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ఈ సమావేశాల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో తప్పక హాజరు కావలసిందిగా రామకృష్ణ కోరారు.

## విధ్వంస పాలనకు ప్రతీక ప్రజావేదిక..

# శిథిలాలను తొలగించం

### మీడియాతో చిట్ చాట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూన్ 15 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సిఎం నారా చంద్రబాబు నాయుడు చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తమ ప్రభుత్వ ఆలోచనలను వెల్లడించారు. తమ ప్రభుత్వంలో సిఎం సామాన్య ప్రజలను కలిసేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రజల్లోకి వెళ్లిన సమయంలో పరదాలు, బారికేడ్లు, ఆంక్షలు ఉండకూడదు అనేది తమ విధానం అని ముఖ్యమంత్రి అన్నారు. సెక్యూరిటీ నిబంధనలు పాటిస్తూనే సాధ్యమైనంతగా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ప్రజల నుంచి తానే నేరుగా వినతులు తీసుకునేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ప్రభుత్వ పెద్దలతో చెప్పుకునే అవకాశం కల్పిస్తామని చంద్రబాబు అన్నారు. దీనికి కోసం ఏ పద్ధతి అనుసరించాలి..ఎలా చేయాలి అనే విషయాన్ని చర్చిస్తున్నామని సిఎం అన్నారు. సచివాలయంలోనే వినతులు స్వీకరణ కార్యక్రమం పెట్టవచ్చా...లేక ప్రజా వినతులు స్వీకరణకు మరేదైనా వేదికను ఏర్పాటు చేయాల్సి ఉంటుందా అనేది ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. వినతులు స్వీకరించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఉంటేనే అక్కడికి సమస్యలపై వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని చంద్రబాబు అన్నారు. నాడు ఉన్న ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణ కు అనువుగా ఉండేది, కానీ గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి వేసిందని అన్నారు. ప్రజా వేదిక ప్రాంతాన్ని ఏం చేస్తారు అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా....వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విధ్వంస పాలనకు ప్రతీకగా దాన్ని అలాగే ఉంచుతామని, ఆ శిథిలాలను తొలగించమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని, నష్టాన్ని కూల్చివేయబడిన ఆ ప్రజావేదిక ఎప్పటికీ చాటి చెపుతుందని సిఎం అన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన మొదలైంది ప్రజావేదిక కూల్చివేత ద్వారానే కాబట్టి...దాన్ని ఒక చిహ్నంగా ఉంచుతాం అని చెప్పారు. ఇకపోతే రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో, రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ బాగా పెరుగుతుందని.....సచివాలయానికి రాకపోకలు కోసం రోడ్లు, రవాణా, ఇతరత్రా సౌకర్యాలు పెంచుతామని అన్నారు. పోలవరం పర్యటన ద్వారా తన క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభం అవుతాయని తనను కలిసిన మీడియా ప్రతినిధులకు ముఖ్యమంత్రి తెలిపారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు







**గుంటూరు,జూన్ 15 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించాక మొదటి సారి సిఎం నారా చంద్రబాబు నాయుడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. చంద్రబాబు నాయుడు గారికి నేతలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. తనను కలవడానికి వచ్చిన సామాన్యులతో చంద్రబాబు నాయుడు ఫోటోలు దిగి ఆప్యాయంగా పలకరించారు. సమస్యలపై పలువురు వినతిపత్రాలు తీసుకురాగా వాటిని స్వయంగా తానే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు నేరుగా తనను కలిసే అవకాశం ఇవ్వాలని....బారికేడ్లు కట్టవద్దని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అనంతరం అందుబాటులో ఉన్న నేతలతో సిఎం సమావేశం అయ్యారు. 5 హామీలపై సంతకాలు పెట్టిన అంశంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నేతలు సిఎంకు వివరించారు. తరువాత తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బందితో చంద్రబాబు గారు భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో విభాగాల వారిగా వారి పనితీరును తెలుసుకుని 5 ఏళు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బాగా పనిచేశారని అభినందించారు. నాటి ప్రభుత్వ అరాచకాలను, అక్రమాలను వెలికితీయడంలో...వాటిని ఎక్స్ పోజ్ చేయడంలో, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో పార్టీ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాల పనితీరు మంచి ఫలితాన్ని ఇచ్చిందని ప్రశంసించారు. అయితే విజయంతో పని అయిపోయినట్లు కాదని....మరింత ఎఫెక్టివ్ గా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ పరంగా అందరికీ న్యాయం చేస్తానని....తాను అందుబాటులో ఉంటానని చందబాబు నాయుడు తెలిపారు.

# అత్యుత్తమ రాజధానిగా అమరావతిని నిర్మిస్తాం

- రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక
- రెండున్నరేళ్లలో పూర్తిస్థాయిలో నిర్మాణం
- రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు,జూన్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని అద్భుతంగా అభివృద్ధి చేసి ఐదు అత్యుత్తమ రాజధానుల సరసన నిలిపేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రూరల్ మండలం చింతారెడ్డిపాలెంలోని నారాయణ మెడికల్ కళాశాల ఆవరణలోని తన స్వగృహంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2015 జనవరిలో అమరావతి రాజధాని నిర్మాణానికి కేవలం 58 రోజుల్లో 34వేల ఎకరాల భూములను రైతులు అందజేశారని, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతోనే తమ భూములను రాజధాని ఏర్పాటుకు కేటాయించారని మంత్రి గుర్తుచేశారు. ఇది ఒక రికార్డు అని, ఈ విషయాన్ని ప్రముఖ హర్వర్డ్ యూనివర్శిటీ ఒక కేసు స్టడీగా తీసుకుని తమతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు చెప్పారు. 48వేల కోట్ల రూపాయలతో రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులకు టెండర్లు కూడా పిలవగా, 9వేల కోట్లతో ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణాలు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలైన మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. అనేక భవన నిర్మాణాలు వివిధ దశల్లోనే నిలిచిపోయాయని, వీటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. అధికారులతో చర్చించి ఒక కార్యాచరణ రూపొందించుకుని సుమారు రెండున్నరేళ్లలోనే అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. 2014లో తాను మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రాజధాని నిర్మాణానికి వేగంగా పనులు చేపట్టామని, అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనపై మరోసారి రాజధానిని అభివృద్ధి చేసే బాధ్యతను తనపై ఉంచారని, ఆయన నమ్మకాన్ని నిలబెట్టేందుకు రాజధాని అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి నారాయణ**

2014 నుంచి 2019 వరకు తమ పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్రంలోని 114 మున్సిపాల్టీలలో పెద్దఎత్తున పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, డివైడర్లు, పాఠశాలల్లో మౌలికవసతులు మొదలైన అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి నారాయణ చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన క్షణాల్లోనే ప్లాన్ అప్రూవల్ ఇచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఎటువంటి ఛార్జీలు కూడా ప్రజల నుంచి వసూలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపిందని, చెత్తపన్నుతో ప్రజలు బాగా ఇబ్బందులుపడ్డారని మంత్రి చెప్పారు. అధికారులతో సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అలాగే నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు అత్యాధునికి టెక్నాలజీతో 11లక్షల టిడ్కో ఇళ్లను నిర్మించామని, వీటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి చెప్పారు. అధికారులతో త్వరలోన్కె సమావేశమై మున్సిపాలిటీల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పెండింగ్ లో పనులపై చర్చించి మున్సిపాలిటీలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడించేలా ఆషాఢ బోనాలు



**హైదరాబాద్,జూన్ 15 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడించేలా ఆషాఢ బోనాలు నిర్వహించాలని దేవాదయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అధికారులకు సూచించారు. గతంలో కంటే వైభవోపేతంగా ఆషాఢ జాతరలో ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమ్మవార్లకు పండుగ చేస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంతో ముడిపడి ఉన్న అన్ని శాఖల అధికారులు జాతర ముగిసే దాకా సంకల్పబలంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. శనివారం హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్హెచ్ఆర్డీఐ)లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల జాతర సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఈ యేడాది జూలై 7 నుండి 29 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. సోనియాగాంధీ ప్రసాదించిన తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని ఈ జాతరతో ప్రపంచానికి చాటుతామని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో నెలకొన్న 3 వేలకు పైగా దేవాలయాలకు బోనాల జాతర నిర్వహణ నిమిత్తం 25 కోట్ల రూపాయల గ్రాంట్ ఇన్ ఎయిడ్ ను అందించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిగారిని కోరామని, మరో రెండు మూడు రోజుల్లో ఈ నిధులు విడుదలైన వెంటనే దేవాలయాల అలంకరణ, సౌకర్యాల కల్పన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. బోనాలు ముగిసేదాకా అన్ని శాఖలు అంతర్గత సమావేశాలతో పాటు, ఇతర శాఖలతో సంప్రదింపులు జరుపుకుంటూ, జాతర పనులను సకాలంలో పూర్తి చేసి, విజయవంతంగా జాతరను ముగించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. బోనాల జాతరకు తెలంగాణలోని పలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సదుపాయంతో ఈ సంఖ్య మరింత పెరగనున్నందున అదనపు బస్సులు కేటాయించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి సురేఖ కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సదుపాయంతో ఈ సంఖ్య మరింత పెరగనున్నందున అదనపు బస్సులు కేటాయించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి సురేఖ కోరారు. జాతర నేపథ్యంలో జనసంచారాన్ని దృష్టిలో పెట్టుకొని రెప్పపాటు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకూడ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. బస్ స్టాండుల్లో తాగునీరు, చిన్న పిల్లలకు ఆహారం, వైద్య సదుపాయం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రజల భావేద్వాగాలను దృష్టిలో పెట్టుకొని ఏనుగు అంబారీ పై ఊరేగింపు నిమిత్తం కర్నాటక నుంచి ఏనుగు తీసుకువస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.

# జగన్ లోటస్ పాండ్ లో కూల్చివేతలు - ఆట మొదలు..!!





**హైదరాబాద్,జూన్ 15 (వార్తాప్రభ) :** ఏపీలో జగన్ ఓటమి పాలయ్యారు. తిరిగి అధికారం ఖాయం అని భావించిన జగన్ కు భారీ పరాజయం మిగిలింది. కేవలం 11 స్థానాలకే జగన్ పార్టీ పరిమితం అయింది. ఓటమి తరువాత వరుసగా పార్టీ నేతలతో జగన్ సమీక్షలు చేస్తున్నారు. భవిష్యత్ పైన భరోసా కల్పిస్తున్నారు. ఈ సమయంలోనే హైదరాబాద్ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ నివాసం లోటస్ పాండ్ ప్రాంగణంలో ఆక్రమణలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయటం సంచలనంగా మారుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ హైదరాబాద్ నివాసం లోటస్ పాండ్ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ ముఖ్యమంత్రి కాకముందు హైదరాబాద్ లో ఇదే ప్రాంగణంలో నివాసం ఉండేవారు. అక్కడే పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించారు. 2019 ఎన్నికల ముందు తాడేపల్లిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని అక్కడే ఉంటున్నారు. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో షర్మిల, విజయమ్మ.. కుటుంబ సభ్యులు కొనసాగుతున్నారు. ఈ మధ్య కాలంలోనే జగన్ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ను పరామర్శించేందుక వెళ్లిన సమయంలో చివరి సారిగా లోటస్ పాండ్ కు వెళ్లారు. అక్కడ తల్లి విజయమ్మతో సమావేశం అయ్యారు. ఇక, ఇప్పుడు లోటస్ పాండ్ లో అక్రమ నిర్మాణాలను జీహెచ్?ఎంసీ సిబ్బంది కూల్చివేత మొదలు పెట్టారు. అక్కడ కొంత మేర రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లుగా అభియోగాలు ఉన్నాయి. ఫుట్?పాత్ ఆక్రమించి సెక్యూరిటీ పోస్ట్ ల నిర్మాణం చేసినట్లు గుర్తించారు. గతంలోనే వీటిని తొలిగించాలని నోటీసులు ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- బైక్ పై వెలుతూ రోడ్డు పై పడిన కార్మికుడిని ఢీ కొట్టిన థార్ జీపు



**మైలవరం,జూన్ 15 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణం పోలీస్ స్టేషన్ సమీపంలో 30వ జాతీయ రహదారి బైపాస్ పై శనివారం చోటు చేసుకుంది.స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం జి కొండూరు మండలం చిన నందిగామ గ్రామం పిచుకల మాలపల్లి కి చెందిన బలుసు మురళీ (39) సెంట్రింగ్ మేస్త్రి గా పనిచేస్తుంటాడు.శనివారం మధ్యాహ్నం మైలవరం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మహేంద్ర ఏపీ 39 ఎన్ జి 3330 నెంబర్ గల థార్ జీపు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో జీపు టైరు బలుసు మురళి తలపై నుంచి వెళ్లడం తో తల నుజ్జు నుజ్జు అయ్యింది.దీంతో సంఘటన స్థలంలోనే మురళీ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పిఎం నిమిత్తం పోలీసులు మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు మురళీ కి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# రూ. 110 కోట్ల లావాదేవీలతో సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ - వైస్ చైర్మన్ వై. ఎస్ మూర్తి





**మల్కాజిగిరి, జూన్ 15 (వార్తాప్రభ) :** సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వెస్ట్ మల్కాజిగిరి ఖాతాదారుల సమావేశం శనివారం హనుమాన్ పేట లోని సామాజిక భవనం లో జరిగింది. రూ. 110 కోట్ల లావాదేవీలతో సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ విరాజిల్లుతోందని వైస్ చైర్మన్ వై. ఎస్ మూర్తి అన్నారు. సోమలింగం గౌడ్ మాట్లాడుతూ ఇది ఖాతాదారులందరి సహకారంతో సాధ్యమైందన్నారు. సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సొసైటీపై ప్రతి ఒక్కరు నమ్మకం ఉంచి 25 సంవత్సరాల్లో రూ. 4,000 కోట్లు లావాదేవీలు చేస్తోందని, 45 బ్రాంచీలు, 5 రాష్ట్రాల్లో పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు ఏ వీ స్వామి, నూర్ , శంకర రావు , మేనేజర్ వీరన్ , సిబ్బంది ప్రియాంక, హర్షకుమార్, అనిల్, దినేష్ దయాకర్ పాల్గొన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**ఆదివారము 16-6-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**ఆదివారము, జూన్ 16, 2024**

రాహుకాలం - 17:13 నుండి 18:52 వరకు
యమగండం - 12:17 నుండి 13:56 వరకు
అమృత ఘడియలు - ఏదీకాదు
దుర్ముహూర్తం - 16:50 నుండి 17:42 వరకు
తిథి - దశమి 04:44 వరకు
నక్షత్రం - హస్త 11:12 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు :
9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు శష రాజయోగం, రవి యోగం ప్రభావంతో కన్య, తులాతో సహా ఈ రాశులకు ప్రత్యేక ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ నేపథ్యంలో మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులకు విద్యారంగంలో కొత్త అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. మీరు ఏదైనా వ్యక్తి లేదా సంస్థ నుండి రుణం తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే, సమయం అనుకూలంగా లేనందున అస్సలు తీసుకోకండి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బిజీగా ఉంటారు. ఈ కారణంగా మీరు తొందరపడాల్సి ఉంటుంది. మీ నిర్ణయం తీసుకునే సామర్థ్యం నుండి మీ-రు ప్రయోజనం పొందుతారు. ఈరోజు వ్యాపారంలో పెండింగ్‌లో ఉన్న పనులు ఈరోజు పూర్తవుతాయి.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు మంచి లాభాలను పొందే అవకాశం ఉంది. దీని నుంచి మీరు అనేక ప్రయోజనాలు పొందుతారు. మీరు పెద్దల సహాయంతో, మీ పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. మీ కుటుంబ జీవితంలో పురోగతి లభిస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో పై అధికారుల మన్ననలు పొందుతారు. మీకు ఈరోజు చాలా రంగాల్లో మంచి ఫలితాలొస్తాయి. మీ తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సోదరులు, సోదరీమణుల సహాయంతో, మీ ఆర్థిక పరిస్థితి ఈరోజు బలంగా మారుతుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కంటికి సంబంధించి ఏదైనా సమ-స్య ఉంటే దాన్ని సరిదిద్దుకోవాలి. లేకుంటే భవిష్యత్తులో అది మిమ్మల్ని మరింత ఇబ్బందికి గురి చేస్తుంది. ఈరోజు రుణం తీసుకోవలసి వస్తే, మీరు దానిని ఎగ్గొట్టవలసి ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అత్తమామల నుంచి కొంత ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి రావొచ్చు. ఈ సమయంలో మీరు జాగ్రత్తగా మాట్లాడాలి. ఈరోజు మీ స్నేహితుల వల్ల ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. మీరు ప్రజల గురించి మంచిగా ఆలోచిస్తే, కొంతమంది దానిని స్వార్థంగా భావిస్తారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులకు కార్యాలయంలో శుభ ఫలితాలొస్తాయి. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది. విద్యార్థులు వారి ఉపాధ్యాయుల నుండి మద్దతు, ఆశీర్వాదం పొందుతారు. మీరు కొత్త పనిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, ఈరోజు దానికి మంచి రోజు అవుతుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు చేసే ప్రయత్నాల్లో కొన్ని అడ్డంకులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ కారణంగా మీ మనస్సులో కొంత గందరగోళంగా ఉంటుంది. ఈరోజు విద్యార్థులు ఉన్నత విద్యకు సంబంధించిన పనుల కోసం పరుగెత్తాల్సి రావొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారులు తాము చేసే ప్రయత్నాలన్నింట్లో మంచి విజయం సాధిస్తారు. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. దీని వల్ల మీరు భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు పొందుతారు. ఏదైనా వివాదం పెండింగ్‌లో ఉంటే, అందులో విజయం సాధించే అవకాశం ఉంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబంలో కొన్ని అనవసరమైన ఖర్చులు ఉంటాయి. మీకు ఇష్టం లేకపోయినా కొన్ని పనులు బలవంతంగా చేయాల్సి వస్తుంది. దీనివల్ల మీ ఆర్థిక పరిస్థితి కుదుటపడుతుంది. ఈరోజు మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే, సమయం అనుకూలంగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా కాలం తర్వాత పాత స్నేహితులను కలుస్తారు. ఈరోజు మీ ఖర్చులను నియంత్రించుకోవాలి. ఉద్యోగులకు కార్యాలయంలోని మంచి విజయాలు లభిస్తాయి. అయితే మీరు ప్రత్యర్థుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి మీన రాశి వారి ఫలితాలుఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో మంచిగా ఉంటుంది. మీకు తల్లిదండ్రుల నుంచి అన్ని రంగాల్లో మద్దతు లభిస్తుంది. మీ పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తవుతాయి. ప్రేమ జీవితంలో సామరస్యాన్ని నెలకొల్పడానికి చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి.

# ఎం ఆర్ పి ధరలకే అమ్మకాలు జరపాలి

- వ్యవసాయ శాఖ ఏవో రాజలక్ష్మి



**విస్సన్నపేట,జూన్ 15 (వార్తాప్రభ) :** ఖరీఫ్ సాగు మొదలవుతున్న శుభ తరుణంలో డీలర్లు ఇన్వాయిస్ లేకుండా స్టాక్ తీసుకువచ్చి రైతన్నలకు అమ్మకాలు జరపరాదని ఎమ్ ఆర్ పి రేట్లకే నిబంధనల ప్రకారం విత్తనాలు అమ్మకాల జరపాలని వ్యవసాయ శాఖ ఏఓ రాజ్యలక్ష్మి డీలర్ల సమావేశంలో చెప్పారు. వ్యవసాయ అధికారుల అనుమతి లేని విత్తనాలు పురుగు మందులు ఎరువులు తదితరాలను అమ్మకాలు చెపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# ఈనాటి అనుబంధం ఏనాటిదో...



**విస్సన్నపేట,జూన్ 15 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ దిశ దశను మార్చి ఎన్డీఏ కూటమి అభ్యర్థి టిడిపి శాసనసభ్యునిగా కొలికపూడి శ్రీనివాసరావు గెలుపుకు అహర్నిశలు పనిచేసి భారీ మెజార్టీ అందించిన తెలుగు తమ్ముళ్లు అదే జోష్ తో గ్రామపంచాయతీలను సైతం కైవసం చేసుకునేందుకు ఇప్పటికే పావులు కదపటం సర్వత్ర చర్చనీయంగా వినిపిస్తుంది. గతంలో ఎన్నడు లేని విధంగా విస్సన్నపేట మండల కేంద్రంలో జనసేన బిజెపి టిడిపి పార్టీల సంయుక్త పయనంలో ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరిల ఆశీస్సులతో ఓటరు దేవుళ్ళు దీవెనలతో మేజర్ పంచాయతీ 175 పోలింగ్ బూత్ నుండి 188 పోలింగ్ బూత్ వరకు 14 పోలింగ్ బూత్ లలో 13 పోలింగ్ బూత్ లందు భారీ మెజార్టీ సాధించడం గ్రామంలో 3104 మెజార్టీ రావడం అదే దిశలో భాగంగా పుట్రెల గ్రామ పంచాయతీ పరిధిలో లో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు సారధ్యంలో కూడా గతంలో ఎన్నడూ ఎప్పుడు లేని విధంగా కనీవిని ఎరుగని 600 పైగా మెజారిటీ రావడంతో పాటు 6 వేలకు పైగా టిడిపి అభ్యర్థికి మెజార్టీతో ఒక్క విస్సన్నపేట మండలంలో వార్ వన్ సైడ్ కావడంతో గ్రామాల వారీగా గతంలో ఉన్న టిడిపి ఖాతాలోని నరసాపురం , మారేమండ తెల్లదేవరపల్లి గ్రామాలతో పాటు ఈసారి పుట్రేల, కలగర వేమిరెడ్డిపల్లి, కొర్లమండ, తాతకుంట్ల, కొండ పర్వ, చంద్రుపట్ల, చంద్రుపట్ల ఎల్ టీ. తదితర గ్రామ పంచాయతీలను సైతం గెలిసి విజయ తాంబూలాన్ని విజయవాడ పార్లమెంటరీ ఎంపీ కేశినేని( చిన్ని) శివనాథ్, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుల చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందించేందుకు వార్డుల వారీగా బిజెపి జనసేన టిడిపి సంయుక్త పథక రచన చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది.

# కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలిపిన మందపాటి



**కృత్తివెన్ను,జూన్ 15 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్నికల్లో అద్వితీయమైనటువంటి మెజారిటీతో గెలిచి పెడన నియోజకవర్గం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కాగిత కృష్ణ ప్రసాద్ ను ఆయన స్వగ్రామం నాగేశ్వరరావు పేట లో,స్వగృహం నందు పడతడిక సర్పంచ్ మందపాటి ప్రదీప్ కుమార్ మరియు ఇతర సభ్యులు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా కోరారు. వీరితోపాటు మాజీ సర్పంచ్ పి ఇస్సాకు మరియు పాలకవర్గ సభ్యులు వై కనకయ్య, వి ఐజాక్, ఎస్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బిరెడ్డి రామదాసు 75వ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**అమలాపురం,జూన్ 15 (వార్తాప్రభ) :** వివిధ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలు అందిస్తున్న అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ సేవలు అమూల్యమైనవని నిమ్మకాయల వెంకట రంగయ్య వాలీబాల్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు నిమ్మకాయల జగ్గయ్య నాయుడు పేర్కొన్నారు. తాలింఖానా గురువు అబ్బిరెడ్డి రామదాసు 75వ జయంతి సందర్భంగా స్థానిక మహిపాల వీధిలో అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఆంధ్రరత్న బిరుదంకితులు శ్రీ అబ్బిరెడ్డి రామదాసు కుమారుడు అబ్బిరెడ్డి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 75 మంది యువకులు రక్తదానం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. కిమ్స్ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో 75 మంది యువకుల నుంచి వివిధ రకముల గ్రూపులను డాక్టర్ల ఆధ్వర్యంలో సేకరించటం ఈ శిబిర నిర్వహణలో జరిగింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు స్వచ్ఛందంగా యువకులు పాల్గొని రక్తదాన స్ఫూర్తిని ప్రదర్శించటం పట్ల పలువురు వ్యక్తులు అభినందించారు. అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, పుస్తకాలు యూనిఫామ్ లు వంటి సౌకర్యాలు కల్పించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైందని వక్తలు ప్రశంసించారు.ఎస్ఎన్ కళాశాలకు చెందిన హెచ్.ప్రవల్లిక అనే ఇంటర్ విద్యార్థినికి అబ్బి రెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగుమళ్ల శ్రీనివాస్, దూడల ఫణి, తిక్కిరెడ్డి నేతాజీ, జంగా అబ్బాయి వెంకన్న, మండేలా బాబి, తిక్కిరెడ్డి ఆదినారాయణ, కర్రి రాఘవ, బండారు రాము, పల్నాటి వెంకటరమణ,చిక్కం సీతయ్య, మలిశెట్టి మూర్తి, నల్లా అజయ్, సంజయ్,నంద్యాల చంటి, సాధనాల వెంకన్న బాబు,తోట శ్రీనివాసరావు,ఆజాద్ ఫౌండేషన్ కొండ,చింతపల్లి చిన్న ఫ్రెండ్స్, నడింపల్లి వర్మ, కాకిలేటి దుర్గారావు, వాకాడ సుబ్రహ్మణ్యం ఫ్రెండ్స్,బట్టు పండు,అబ్బిరెడ్డి కుటుంబీకులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను సన్మానించిన కృత్తివెన్ను ఉపాధ్యాయులు



**కృత్తివెన్ను,జూన్ 15 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను కృత్తివెన్ను మండల ఉపాధ్యాయ బృందం స్థానిక ఎం ఈ ఓ 2 ప్రసాదరావు ఆధ్వర్యం లో గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. గత ఎన్నికల్లో అమోఘమైన మెజారిటీ తో గెలిచి, స్థానిక ఎమ్మెల్యే గా బాధ్యతలు చేపట్టిన క్రమంలో మర్యాద పూర్వకంగా కలిసిన మండల ఉపాధ్యాయులు, ఎమ్మెల్యే ను అభినందించి,సన్మానించారు. తదుపరి మండలం లో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గురించి, మౌలిక సదుపాయాల గురించి చేపట్టాల్సిన అంశాలపై అభ్యర్థించటం జరిగిందనీ, అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది అని ఉపాధ్యాయబృందం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ 2 ప్రసాదరావు తో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్యప్రకాష్, జగన్మోహన్ రావు, వీరాస్వామి, ఏసుపాదం, చంద్రమోహన్, వెంకట్, ఏసుబాబు, ఏడుకొండలు, శ్రీనివాస్, పురుషోత్తం, సత్యనారాయణ, సూర్యచంద్రరావు, నరసింహ స్వామి, శేషు, మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొలుసు పార్థసారథి నీ అభినందిస్తున్న విజయ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత తట్టి అర్జున్ రావు

– విజయవాడ,జూన్ 15 (వార్తాప్రభ) :

# టీడీపీ ద్వారానే సంక్షేమ పాలన

- వృద్ధులకు దాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**కాకినాడ, జూన్ 15 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పాలన రాష్ట్ర ప్రజలందరికి అందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మహాకూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శనివారం కాకినాడ ఏపీఎస్పీ వద్ద ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మిఠాయిలను పంచి వారిలో ఒకరికి సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉపాధ్యాయ నియమాకానికి డిఎస్సీ నిర్వహణ, యువతలో ప్రతిభను పెంపొందించేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమంకు రూపకల్పన, పేదల కడుపు నింపే అన్న కేంటీన్ల ఏర్పాటు, వృద్ధుల పింఛన్ల పైన పెంపు పైన, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై తొలి సంతకాలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. సుమారు 43 ఏళ్ల క్రితం అప్పటి టీడీపీ అధినేత, దివంగత సీఎం ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో 30 రూపాయలతో పింఛను ప్రారంభమై నేడు చంద్రబాబు హయాంలో 4వేలకు చేరడం ఒక్క టీడీపీ సంక్షేమ పాలన వల్లనేనన్నారు. చిత్తుగా ఓడిన మాజీ సీఎం జగన్ వెయ్యి రూపాయలు పెంచడం కోసం ఐదేళ్ల సమయం తీసుకుని పింఛనుదారులను మోసం చేశారని దాసు చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేనల మహాకూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తుందని దాసు చెప్పారు. అనంతరం ఒక వృద్ధురాలునీ సన్మానించి అందరికీ పండ్లు, మిఠాయిలు పంచి టీడీపీ సంక్షేమ వివరాలను తెలియజేసి తమ ఆనందాన్ని దాసు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిశెట్టి ప్రసాద్, కూరాకుల చినబాబు, గొల్లపల్లి రాంబాబు, గాజుల వీరభద్రరావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, వాసిరెడ్డి రమేష్, అత్తిలి పవన్ కుమార్, మండల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు జడ్పీహెచ్ హై స్కూల్ లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ






**హనుమాన్ జంక్షన్,జూన్ 15 (వార్తాప్రభ) :** బాపులపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో స్టూడెంట్స్ కిట్స్ గా టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, బ్యాగు, బెల్టు, అందజేసిన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్. మరియు 2024 సంవత్సరం పదో తరగతి లో 500 మార్కులు పైగా వచ్చిన ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొక్క రికి 5000 చొప్పున 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టివి నాగేశ్వరరావు, జడ్పిటిసి గంగాభవాని, బాపులపాడు సర్పంచ్ కమలాబాయి, ఎంపీపీ నగేష్, దుత్త శివన్నారాయణ, దయాల్ రాజేశ్వరరావు, దాసరి బెనర్జీ, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, కట్ట నరేంద్ర, దయ్యాల ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు, పాత్రికేయుల సమస్యలు పరిష్కరిస్తాం

- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**విజయవాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పత్రికలు, పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియుడబ్ల్యూజె) ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ అకాడమీ ఉమ్మడి రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు నిమ్మరాజు చలపతిరావు శనివారం మంత్రి సారథిని మర్యాదపూర్వకంగా కలిశారు. అభినందనలు తెలుపుతూ శాలువాకప్పి సత్కరించారు. ఈసందర్భంగా పత్రికలు, పాత్రికేయుల దీర్ఘకాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద, చిన్న పత్రికలనే వివక్ష చూపకుండా నిష్పాక్షికంగా ప్రభుత్వ ప్రకటనలిచ్చి ఉనికిని కాపాడాలని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాత్రికేయులందరికీ అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరయిన జర్నలిస్టులకు నెలకు 10 వేల రూపాయల చొప్పున పెన్షన్ సదుపాయం కల్పించాలని కూడా మంత్రిని కోరారు. శ్రీ సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీకి పూర్తిస్థాయి పాలకవర్గాన్ని నియమించాలని సూచించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. ఈ సమస్యలన్నింటిపై అందరితో చర్చించి, ముందుగా తాను ఆకళింపు చేసుకుంటానని చెప్పారు. తరువాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. విశాలాంధ్ర బృందం భేటీ.. ఇదే సమయంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి, శాసన మండలి మాజీ సభ్యుడు జల్లి విల్సన్, జనరల్ మేనేజర్ హరినాథరెడ్డి, పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ మనోహర్ నాయుడు మంత్రిని కలిశారు. శాలువాతో సత్కరించి ఆయనను అభినందించారు. పత్రికా రంగానికి సంబంధించిన పలు సమస్యలను వీరు మంత్రి సారథి దృష్టికి తెచ్చారు.

# "బాస్" మనసు సెంచరీ.. ఆలోచన డబుల్ సెంచరీ!!

- సమాజ హితం కోసం యువకులకు స్పోర్ట్స్ మెటీరియల్
- ప్రతి ఒక్కరూ ఉన్నతమైన టార్గెట్ సాధన కోసం కష్టించాలి
- చెడు అలవాట్లకు ఎట్టి పరిస్థితుల్లో అట్రాక్ట్ కావొద్దు
- సమాజ మార్పులో మేము.. మనం.. అందరం..

భాగస్వామ్యులం అవుదాం







**పెద్దపల్లి/ రామగుండం పోలీస్ కమిషనరేట్: జూన్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ "బాస్" మనసు సెంచరీ.. ఆలోచన డబుల్ సెంచరీ అని సోషల్ మీడియా వేదికగా పలువురు కితాబు ఇస్తున్నారు. వివరాల్లోకి వెళితే.......ఈ మేరకు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల చెన్నూరు రూరల్ సర్కిల్ కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని యూత్ కోసం చక్కటి ఆలోచన చేసి స్పోర్ట్స్ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాస్. యువతకు స్పోర్ట్స్ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేసిన తర్వాత రామగుండం సిపి మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ ఉన్నతమైన టార్గెట్ సాధన కోసం కష్టించాలి అని సూచించారు. జీవితంలో ఎంజాయ్మెంట్ అనేది ఒక భాగమని, జీవితమే ఎంజాయ్ కాకూడదు అని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు గౌరవాన్ని అందిస్తూ సన్మార్గంలో నడుస్తూ భావి భారత నిర్మాతలుగా యువత కంకణం కట్టుకొని ముందుకు సాగాలి అని సూచించారు. వాలీబాల్స్ , క్రికెట్ కిట్స్, జెర్సీలు యువతకు అందించడం ప్రభుత్వ బాధ్యతగా తెలిపారు. చెడు అలవాట్లకు అట్రాక్ట్ కావొద్దు అని కోరారు. కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి, జైపూర్ ఎసిపి, పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బూడిద తిప్పలకు పరిష్కారం చూపండి!!

- గాలి దుమారానికి బూడిద బీభత్సం అంతా ఇంతా కాదు
- కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**బూడిద తిప్పలకు పరిష్కారం చూపండి అని జిల్లా కలెక్టర్ను రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ సమస్యను క్లుప్తంగా వివరిస్తూ ఫిర్యాదు చేశారు ఆ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఎన్టిపిసి కంపెనీ బూడిద చెరువు ఆనుకొని ఉన్న ప్రాంతాలలో గాలి దుమారానికి బూడిద లేచి సృష్టిస్తున్న భీభత్సానికి ప్రజలందరూ అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు రచించి అమలుకు సిద్ధపడాలి అని ఆ దిశగా ఎన్టీపీసీ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించాలని జిల్లా కలెక్టర్ను కోరారు కార్పొరేటర్.

# ఆద్యంతం అలరించిన భరత నాట్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,జూన్ 15 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం రెవ డాన్స్ అకాడమీ గురువు ప్రోటిటి ముఖర్జీ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది.శివ పంచాక్షరీ స్తోత్రం,టేశ కౌతం, తీశారా అలరిపు,చక్రవగం జతిస్వరం,దేవా దేవం భజేయ,మురుగ వర్ణం, సరస్వతి పుష్పాంజలి,కీర్తనం, కృతి,ధనశ్రీ తిల్లాన మొదలైన అంశాలను కళాకారులూ శాన్వి,షనాయా,సహస్ర తన్వి, సాత్విక,శ్రీకా,వైష్ణవి,వీక్ష, దివ్యా,ఓజస్వినీ,నిత్య,మహి, సాంచి,నేత్ర,ఆకాంక్ష మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మందమర్రిలో ఘనంగా టిడిపి అధ్యక్షులు సంజయ్ జన్మదిన వేడుకలు

**మందమర్రి జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):**మందమర్రి పట్టణంలో విద్యార్థులకు పనులు స్వీట్లు పంపిణీ. పెద్ద పెల్లి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు బి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం స్థానిక మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

# బడిలోనే పిల్లల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది

- పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్, జూన్ 15(వార్తా ప్రభ)**బడిలోనే పిల్లల భవిష్యత్తు రూపుదిద్దుకుంటదని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం అరిపిరాల గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆచార్య శ్రీ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సర్వేపల్లి రాధాకృష్ణ అన్నట్లు ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటదని, తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో, విద్యా వైద్యం ఉపాధిని నిర్లక్ష్యం చేశారని, ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ విద్యారంగానికి, పెద్దపీట వేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు., ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను త్వరలోనే భర్తీ చేసి, విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. కావున పిల్లల తల్లిదండ్రులు గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా బడిబాట కార్యక్రమంలో అందరూ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పాఠశాల విద్య పటిష్టం చేయడం కోసం త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతున్నామని, పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, పేద బడుగు బలహీన వర్గాల పిల్లల, సంక్షేమమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు వారి పిల్లల్ని, ప్రభుత్వ స్కూల్లో బడిలోనే చేరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో, మినిమం విద్యార్హత లేని వారితో విద్యను బోధిస్తున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్లో మోజులో పడి ప్రభుత్వ విద్యకు దూరం కావడం, పిల్లల భవిష్యత్తుకు అది ప్రమాదం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు చేసినవాళ్లు ఉంటారని దాని మూలంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మృగాన్ని భూస్థాపితం చేయాలి!!

- కామాంధుని దుశ్చర్యకు పసిపాప బలి బాధాకరం
- వ్యవస్థ మార్పునకు కఠిన చట్టాలు అవసరం
- కన్నూరి లక్ష్మణరావు, పిటిడబ్ల్యూఏ రామగుండం మున్సిపల్ అధ్యక్షులు

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**సుల్తానాబాద్ ఘటనకు కారణమైన మానవ మృగాన్ని భూస్థాపితం చేయాలి అని తీవ్ర స్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కన్నూరి లక్ష్మణరావు. అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారిని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి దేశంలో రాష్ట్రంలో కఠిన చట్టాల రూపకల్పన, అమలు ఆవశ్యకత అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి సహాయ సహకారాలు అందించాలి అని డిమాండ్ చేశారు.

# ఆగమైన ఆటోవాలా బ్రతుకులు!!

- టైరు కదలక సాగని బతుకు బండి
- బుక్కెడు బువ్వ కోసం యుద్ధం చేస్తున్న ఖాళీ కడుపులు
- సర్కారు సార్లు.... జర దయ చూపి పింఛన్ ఇవ్వండి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**మూడు టైర్ల బండి ఆటో టైరు కదలక బతుకు బండి సాగడం లేదు అని తీవ్ర స్థాయిలో తల్లడిల్లుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆటోవాలాలు. గిరాకీ లేక , ఆటో ఎక్కే వారు కరువై బుక్కెడు బువ్వ కోసం యుద్ధం చేస్తున్నవి ఖాళీ కడుపులు అని కన్నీరు మున్నీరవుతున్నారు. ఆగమైన ఆటోవాలా బ్రతుకులు మళ్లీ దారిన పడేది ఎన్నడూ అని చెమ్మగిల్లుతున్నారు. ఒకప్పుడు కూలి పని కంటే ఉత్తమమైన జీవితం ఆటో డ్రైవర్ జీవితం అని చెప్పుకునే వాళ్ళమని, ఇప్పుడు బిచ్చగాళ్ల కంటే హీనమైన బ్రతుకులు ఆటోవాలా బ్రతుకులు అని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఓనర్ అయితే ఒకరకంగా, డ్రైవర్ అయితే మరో రకంగా బ్రతుకులు హీనంగా నడుస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా రోజుకు కనీసం 200 కూడా సంపాదించలేని పరిస్థితి ఏర్పడినదని తీవ్ర బాదలో తమ కష్టనష్టాలను తెలుపుతున్నారు. సర్కారు సార్లు.... జర దయ చూపి పింఛన్ ఇవ్వండి అని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి.

- విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కలిపించి పాఠ్యపుస్తకాలు యూనిఫాంల అందజేయాలి-ఏఐఎస్ఎఫ్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):** వార్తా ప్రభా (ప్రతినిధి) సుజాతనగర్: కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడీ ని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గూగులోత్ వంశీ డిమాండ్ చేశారు. ఫీజు దోపిడీని అరికట్టాలినీ, విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలినీ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలినీ డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక %వీజూ% కార్యాలయంలో విద్యాశాఖ అధికారి జుంకీలాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంశి మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమైనందు న సుజాతనగర్ లో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాక విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ మొత్తం తమ దగ్గరే కొనాలని షరతులు పెడుతున్నారని వాటిని తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని తక్షణమే ఈ అమ్మకాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోత్ బాలాజీ , వినయ్, నవీన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న జనసేన శ్రేణులు



**రెడ్డిగూడెం జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):**:జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు ఆ పార్టీ అభ్యర్థులు అందరూ ఘనవిజయం సాధించిన సందర్భంగా రెడ్డిగూడెం మండల కార్యదర్శి షేక్ సుభాని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం నందు మోకాళ్ళతో మెట్లు ఎక్కి తన మొక్కుబడిని చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు నాయకులు క్రాంతిబాబు,రమేష్ ,ప్రకాష్,సుధీర్,చందు,ప్రవీణ్,సాయి,ఆదర్శ్, జావీద్,ముత్తారావు, నాగార్జున,అమృత్,భాస్కరరావు,మధు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత గొంటి విక్రమ్

**హైదరాబాద్,జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియడం జరిగింది. వారిలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి మరియు జాయింట్ కో- ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, ఆటో కార్మికుల సంఘం మల్లేష్ , రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ శరత్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులు ఆలస్యం చేయద్దు!!

- యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభం చేయాలి
- డివిజన్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి
- కొమ్ము వేణు, 45వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**అభివృద్ధి పనులు ఆలస్యం చేయద్దు అని అసంతృప్తిని వ్యక్తం చేస్తూ విజ్ఞప్తి పత్రాన్ని రామగుండం మున్సిపల్ కమిషనరుకు అందజేశారు 45వ డివిజన్ కార్పొరేటర్ కొమ్ము వేణు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభం చేసి డివిజన్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి అని, అది తక్కువ సమయంలో సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలను వెల్లడించారు కార్పోరేటర్.

# "ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి" శాంతి కుమార్




**అడ్డగూడూర్: జూన్15 (వార్త ప్రభ )**ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని వినతి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో లోయర్ డెవలప్మెంట్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ కి వినతి పత్రంఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తలాల సాయి, చిప్పలపల్లి బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా.

## – కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూన్ 15 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోవనపల్లి లోనీ గజానన్ కో-ఆపరేటివ్ సొసైటీ లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో భూగర్భడ్రైనేజీ,మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.అందుకు వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ,కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు,కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు శ్రవణ్ కుమార్,భాను ప్రకాష్,సందీప్,రామ కృష్ణ,నగేష్,కిరణ్, సంపత్,కరుణ,సారంగ,ప్రసాద్ రావు, ఇమ్రాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బాబు జగన్ ఒకే రకమైన స్టేట్మెంట్లు ?

రాజకీయాల్లో గెలుపు ఓటములు సాధారణంగా జరుగుతూ ఉంటాయి. భారీ విజయాలు దక్కినపుడు ఏవీ కనిపించవు అంతా మన కోసమే అని అనుకుంటారు. అదే పరాజయాలు ఎదురైతే సాకులు లెక్కలేనన్ని కనిపిస్తాయి. వాటినే ఈజీగా నమ్ముతూ ఉంటారు. 151 సీట్లు 2019లో వైసీపీకి దక్కినపుడు ఈవీఎంలను కళ్ళకు అద్దుకున్నారు. ముద్దాడారు. భేషుగ్గా ఎన్నికలు జరిగాయని అన్నారు.కానీ 2024లో ఫలితాలు బోల్తా కొట్టి 11 సీట్లకే వైసీపీ పరిమితం అయితే మాత్రం ఈవీఎంలను పట్టుకుని విమర్శిస్తున్నారు. టాంపరింగ్ అంటున్నారు. ఇంకా ఏవేవో అంటున్నారు. గెలిస్తే మన క్రెడిట్ ఓడితే మాత్రం ఈవీఎంల తప్పు. ఇదెక్కడి న్యాయం సార్ అని జనాలు అంటున్నారు.ఇది వైసీపీ మాట మాత్రమే కాదు టీడీపీది కూడా. 2019లో భారీ ఓటమిని చవిచూసిన టీడీపీ ఇదే విధంగా అంటూ ఉండేది. చంద్రబాబు ఆనాడు అయితే తమ ఓటమికి ఈవీఎంలే కారణం అని విమర్శించారు. ఈవీఎంలను ఎలా టాంపరింగ్ చేయవచ్చో కూడా ఆయన చెబుతూ వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఈవీఎంలు అని కూడా ఆయన గట్టిగా మాట్లాడుతూ వచ్చారు.ఇపుడు సరిగ్గా అవే మాటలను జగన్ అంటున్నారు. ఆయన నేరుగా ఈవీఎంల టాంపరింగ్ అని అనడం లేదు కానీ శకుని పాచికలు అంటున్నారు. మాయ జరిగింది అంటున్నారు ఇలా ఇండైరెక్ట్ గా ఎన్నికలు సాఫీగా సాగలేదు అని మాత్రం అంటున్నారు. అదే సమయంలో ఆయన పార్టీ వారు ఈవీఎంల టాంపరింగ్ అని గట్టిగానే మాట్లాడుతున్నారు.

పవర్ పాయింట్ ప్రజంటేషన్ కూడా ఇస్తున్నారు. ఈవీఎంల వల్లనే ఇన్ని సీట్లు లక్షలలో ఓట్లు అని కూడా వెటకరిస్తున్నారు. మా పాలన అంతా బాగుంటే ఎందుకు మేము ఓడిపోతామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఈవీఎంలదే తప్పు అయితే ఆనాడు జగన్ ఎందుకు గెలుస్తారు ఈనాడు బాబు ఎందుకు గెలుస్తారు. మరి ఒకరే కంటిన్యూ కావాలి కదా అన్న చర్చ అయితే సాగుతోంది.ల్యాండ్ స్లైడ్ విక్టరీ ఏపీ ప్రజలకు కొత్త కాదు బ్యాలెట్ పేపర్లు ఉన్న రోజులలో సైతం ఎన్టీఆర్ కి 1994లో ఇలాంటి తీర్పే ఇచ్చి ఉమ్మడి ఏపీ అసెంబ్లీ అంతా టీడీపీ మిత్ర పక్షాలనే కూర్చోబెట్టారు. అపుడు కాంగ్రెస్ కి దక్కినవి కేవలం 26 సీట్లు మాత్రమే. మరి బ్యాలెట్ పేపర్ ని నాడు తారు మారు చేశారు అని అనగలిగారా అన్నదే ఇక్కడ పాయింట్.ఈవీఎంలనో మరోటనో సాకులు వెతుక్కుంటూ పోవడం తప్పు అనే అంటున్నారు. ప్రజలు అయిదేళ్ళ పాలన పట్ల తేల్చుకుని ఇచ్చిన తీర్పుగా భావించాలి. పాజిటివ్ గానే తీర్పు తీసుకోవాలి. చంద్రబాబు బయటకు ఈవీంల టాంపరింగ్ వంటి మాటలు అన్నా ఆయనకు పాలనలో జరిగిన లోపాలు తెలుసు. అలాగే రాజకీయంగా వ్యూహాలు ఎక్కడ తప్పో చూసారు. తెలుసుకున్నారు. దాని ఫలితమే ఇపుడు భారీ విజయాన్ని అందుకున్నారు.కానీ వైసీపీ మాత్రం ఈవీఎంలనే విమర్శిస్తూ కూర్చుంటే చీకటిని తిట్టుకున్నట్లే అని అంటున్నారు. అయిదేళ్ళ పాలనలో సంక్షేమం పేరిట మంచి జరిగితే జరిగి ఉండవచ్చు కానీ దానితో పాటుగా చాలా పొరపాట్లు జరిగాయి. వాటిని సమీక్షించుకోవాలి. నిజయాతీగా ఆత్మ పరిశీలన చేసుకోవాలి. జనాలకు మేము ఎందుకు నచ్చలేదు అని ఆలోచిస్తే వాస్తవాలు అన్నీ బోధపడతాయి అని అంటున్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరూ ఎపుడూ ఒకే పార్టీకి ఫేవర్ గా ఉండరు. గతంలో అలా నడిచేదేమో కానీ ఇపుడు చైతన్యవంతమైన సమాజం ఆవిర్భవించింది. ఈ సోషల్ మీడియా యుగంలో అయిదేళ్ళ మొత్తం పాలనను చూసే తీర్పు ఇస్తున్నారు. ఏదీ మరచిపోనీవడం లేదు టెక్నాలజీ కూడా.దాంతో ఎవరైనా సవ్యంగా పాలిస్తేనే జనాలు ఆదరించేది. అందువల్ల తప్పులు ఏమి చేశామన్నది నిబద్ధతతో పరిశీలించుకోవాలని అంటున్నారు. అలా కాకుండా ఈవీఎంలదే తప్పు ప్రజలు కోరి ఓడించారు అనే మాటలు విన సొంపుగానే ఉంటాయి కానీ ఆయా పార్టీల భవితకు మాత్రం అవి ఏ మాత్రం బాటలు వేయలేవు. చిత్రంగా జగన్ అయినా చంద్రబాబు అయినా ఓటమి మీద రొటీన్ విమర్శలు చేయడమే విశేషమని అంతా చర్చించుకుంటున్నారు.



ఆంధ్ర ప్రదేశ్ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న విజయవాడ మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ **-వార్తా ప్రభ, విజయవాడ**

## త్వరలో జైలు కి వెళ్ళు...ఎందుకంటే ప్రజల్లో లేని నీకు జైలైనా ఇల్లైనా ఒక్కటేగా

### మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై టిడిపి నేత,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హేళనతో కూడిన సలహా.



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హేళనతో కూడిన సలహా ఇచ్చారు. త్వరలో జైలు కి వెళ్ళు ప్రజల్లో లేని నీకు జైలైనా ఇల్లైనా ఒక్కటేగా అన్నారు. శనివారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బుద్దా వెంకన్న తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.జగన్ పెద్ద సైకో... అని మరోసారి నిరూపించుకున్నాడనిఆనాడు అమరావతి ని చంపేందుకు శాసన మండలిని రద్దు అన్నాడు.రాజ్యాంగం ప్రకారం మండలిని రద్దు చేయలేక పోయాడుఆనాడు ఎమ్మెల్సీగా నేను కూడా సభలో ఉన్నానని బుద్దా తెలిపారు. అసెంబ్లీ లో పెట్టిన తీర్మానాన్ని మేము మండలిలో ఓడించాం ఇప్పుడు అదే శాసన మండలి లో వైసిపి కి బలం ఉందని చిలక పలుకులు పులుకుతున్నాడని దుయ్యబట్టారు. శుక్రవారం వైసిపి ఎమ్మెల్సీ ల సమావేశం లో జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఐదేళ్లు కళ్లు మూసకుంటే మళ్లీ అధికారం అని కలలు కంటున్నాడుఅధికారంలో ఉండి కూడా ఐదేళ్లు కళ్లు మూసుకున్నాడని బుద్ధా తనదైన పంథాలో సెటైర్లు వేశారు. జగన్ ను భరించలేకే ప్రజలు కనీసం ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని ఐనాజగన్ ఇప్పటికీ భ్రమల్లో బతుకుతున్నాడనినాయకులు, క్యాడర్ వెళ్లిపోకుండా ఉండేందుకే జగన్ ఈ మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు.అసలు నీ అవినీతి కేసుల్లో శిక్ష పడితే నీకు పోటీ చేసే అర్హతే ఉండదని నీవంటే ఇష్టపడే ఉండవల్లి కూడా ఇదే మాట చెబుతున్నారని గుర్తు చేశారు. పేదలకు పెన్షన్ విషయం లో కూడా జగన్ రాజకీయం చేశాడని అంచలంచలుగా పెంచారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కసారిగా పెన్షన్ నాలుగు వేలు చేశారనిమూడు నెలలు వెయ్యి చొప్పున ఏడు వేలు జులైలో ఇస్తున్నారని ఇలాంటి సాహసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం పట్ల బుద్దా హర్షం వ్యక్తం చేశారు.నువ్వు యేడాదికి 250 పెంచుతా అని.. అది కూడా అమలు చేయలేదని ఇది జగన్మోహన్ రెడ్డి మాయాజాలం అన్నారు.సంపద సృష్టించడం చేతకాని జగన్ రాష్ట్రాన్ని అప్పుల ప్రదేశ్ గా మార్చాడని అలాగేనువ్వు అయితే లక్షల కోట్లయ దోచుకోవచ్చు... ప్రజలకు వెయ్యి ఇవ్వలేక పోయావని ఆరోపించారు.చంద్రబాబు పెన్షన్ ను నాలుగు వేలు, ఆరు వేలు ఇస్తున్నారంటే ప్రజల పై ప్రేమ ఎవరికి ఉందో అర్థం అవుతుందన్నారు.రాష్ట్రం అభివృద్ధి ద్వారా సంపద సృష్టించడం చంద్రబాబు కు తెలుసనిచంద్రబాబు ను అన్యాయం గా అరెస్టు చేస్తే వంద దేశాల్లో న్యాయం కోసం పోరాటం చేశారని నిన్ను అరెస్టు చేస్తే నీ ఇంట్లో వాళ్లు కూడా పట్టించుకోరని ఎద్దేవా చేశారు.చంద్రబాబు హామీలు నెవేర్చారు... జగన్ నీ ముక్కు ను నేలకు తాకి ప్రజలకు క్షమాపణలు చెప్పు అని బుద్దా డిమాండ్ చేశారు.వంశీ, కొడాలి నాని, అవినాష్ వంటి లుచ్చాలు మా చంద్రబాబు ను ఎన్నో రకాలుగా వాగారు.తిట్టినా... చంద్రబాబు వారి పై కక్ష వద్దంటున్న పెద్ద మనిషిన్నారు.చట్ట పరంగా శిక్ష వేద్దామనే చంద్రబాబు అంటున్నారు.వంశీ వ్యాఖ్యలు కు చంద్రబాబు ఊరుకున్నా... ప్రజలు మాత్రం ఊరుకోరని హెచ్చరించారు.జగన్ జైలుకు వెళ్లడం, వైసిపి భూస్థాపితం అవడం ఖాయమని వైసీపీ భవిష్యత్తు గురించి బుద్దా చెప్పారు.ఇప్పటి వరకు అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోర్టు కు వెళ్లలేదని ఇప్పుడు అయినా జగన్ అవినీతి కేసులు వేగంగా విచారణ చేయాలని తాను పిల్ వేస్తానని బుద్దా వెంకన్న ప్రకటించారు. వైనాట్ కుప్పం అని జగన్ ప్రగల్భాలు పలికారు పులివెందుల టార్గెట్ అని చంద్రబాబు అంటే ఈ ప్రజా గాలిలో జగన్ అడ్రెస్ గల్లంతు అయ్యేవాడివని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లను పచ్చి బూతులు తిట్టించావు తప్పు అని వారించకుండా సైకో లాగా నవ్వుకుంటూ ప్రోత్సహించావునోరు పారేసుకున్న ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. నీ పాలన నచ్చక.. నీ ఎమ్మెల్సీలు ఎన్నికల కు ముందే బయటకి వచ్చారని గుర్తు చేశారు.ఆరా మస్తాన్ సర్వే వల్ల అమాయక వైసిపి కార్యకర్తలు డబ్బులు నష్ట పోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.అధికారం ఉందనే బలుపుతో పిల్లులు.. పులుల వేషాలు వేసి రంకెలు వేశారు.ఇప్పుడు పిల్లి లాగా అందరూ సైలెంట్ అయిపోయి అడ్రెస్ లేకుండా పోయారని హేళన చేశారు.ఆ దేవుడి ఆశీస్సులతో చంద్రబాబు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనిజగన్మోహన్ రెడ్డి హైదరాబాద్ వెళ్లి కేసుల విచారణ లో హాజరవ్వాలనిత్వరగా జైలుకు వెళ్లు... ప్రజల్లో లేని నీకు... ఇల్లు అయినా, జైలు అయినా ఒకటే కదా అంటూ బుద్దా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హేళన చేశారు.


## మానవాళి మనుగడకు "మొక్కే" శ్రీరామరక్ష -శాసనసభ్యులు అరిక పూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 15 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలో సాయి వైభవ్ కాలనీ లో కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన హరిత వైభవోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాయి వైభవ్ కాలనీ లో హరిత వైభవోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరమైన విషయం అని,సాయి వైభవ్ కాలనీ ఇక నుండి హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని,ఇతర కాలనీ లకు ఆదర్శంగా నిలిచింది అని,రాబోయే రోజులలో కాలనీ మొత్తం పచ్చని మణిహారం గా మారునుందని,ఇంటికి,దేవుడికి ఉపయోగపడే అన్ని రకాల మొక్కలు నాటడం జరిగినది అని,కాలనీ లో ప్రధాన రహదారికిరువైపుల మరియు అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని,కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దోహదపడిన కాలనీ ప్రేసిడెంట్ పద్మావతి కి మరియు కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను,ఎంతో గొప్ప కార్యక్రమం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు,చుట్టపక్కల కాలనీ ల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.హరిత వైభవోత్సవం లో భాగంగా రుద్రాక్ష,జమ్మి,మారేడు,చింత,సంపెంగ,మామిడి,పనస,తెల్ల నేరేడు,వాటర్ ఆపిల్,మల్బరీ, అవకాడో,నిమ్మ, ఉసిరి వంటి పండ్ల జాతుల మొక్కలను మరియు పూల జాతుల నాటడం జరిగినది.గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి,మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్'తెలంగాణకు హరితహారం'కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిఢవిల్లుతున్నది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటుతామని,ఔషద గుణాలు గల మొక్కలు,పండ్ల జాతుల మొక్కలు నాటి ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షిస్తామని,హరిత హారం లో మొక్కలు నటాడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచే బాధ్యత తీసుకున్నాం అని,హరితహారం తో తెలంగాణ లో అడవుల శాతం పెరిగినది అని,లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని,సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని,మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని,మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్,శ్యామలేట్ శ్రీనివాస్, నారాయణ మరియు సాయి వైభవ్ కాలనీ ప్రెసిడెంట్ రావి పద్మావతి,సెక్రెటరీ సుజిత్ కృష్ణ, ట్రెజరర్ సరస్వతి, సిద్దార్థ,నవీన్,పవన్,రాజు, సత్యనారాయణ,శర్మ, వేణు,వంశీ,రవి,వైజయంతి, రమ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా కు విశేష స్పందన. వేల్పుల విజేత

- నిరుద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు..
- సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):**కొత్తగూడెం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ శాఖ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో జాబ్ మేళ ఏర్పాటు చేసి అనేకమంది చదువుకొని నిరుద్యోగులు గా ఉన్న యువతీ యువత జాబ్ మేళలో పాల్గొని వారికి సంబంధించిన అర్హతలు మీద ఉద్యోగాన్న పొందారు. జిల్లా ఉపాధి కల్పనాధికారిణి ,భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి .మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు ..వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు.అభ్యర్థులు హాజరు కావడం ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉందిని విజేత వేల్పుల ,జిల్లా ఉపాధి కల్పనాధికారిణి అన్నారు. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని .అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉంది అని అన్నారు ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామని. తక్కువ టైమ్ లో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా , విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఉద్యోగాలు అందుకున్న నిరుద్యోగులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో ఉద్యోగాలకు ఎంతో డబ్బు వెచ్చించి ఉపయోగాలు లేకుండా పోయాయని ఈరోజు ఎంప్లాయిమెంట్ అధికారి విజేత రెండు రోజులుగా ప్రకటనల ద్వారా తెలియజేయడంతో ముందుగానే శనివారం ఐ డి ఓ సి కార్యాలయానికి చేరుకొని ఉద్యోగానికి అర్హత సాధించి ఉద్యోగాలను పొందడం చాలా ఆనందంగా ఉందని ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి శిక్షణ శాఖ జిల్లా అధికారి వేల్పుల విజేతకు కృతజ్ఞతలు తెలిపారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సత్య ప్రకాష్ యాదవ్ ను అభినందిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు తట్టి అర్జున్ రావు యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ **-వార్తా ప్రభ, విజయవాడ**

## కలెక్షన్ సెంటర్ ను ఉద్యాన ఉత్పత్తులకే వాడాలి...

- ఉద్యాన అధికారి పి లక్ష్మి



**చేజర్ల జూన్ 15 (వార్తాప్రభ)** పెనుశిల లక్ష్మీనరసింహ ఉద్యాన రైతు సంఘం ఏటూరు ఎన్వి కండ్రిక రైతు సభ్యులకు శనివారం ఉదయం 11 గంటలకు ఉద్యాన అధికారి పి లక్ష్మి కలెక్షన్ సెంటర్ ఉపయోగం గురించి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్షన్ సెంటర్ ని ఉద్యాన రైతు సంఘ సభ్యులు వారు పండించిన ఉద్యాన ఉత్పత్తులను గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ ల కొరకు మాత్రమే ఉపయోగించవలెనని మిగతా ఎటువంటి కార్యక్రమ మునకు గాని ఉపయోగించ కూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ టి.ఆదిశేషరెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పి.సూర్యనారాయణ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ జూన్ 15 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పరిధిలోని అయోధ్య నగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల దేవస్థాన తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని విచ్చేయమని దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొగర్త శరభయ్య, దండు అచ్చిబాబు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, శివ గౌడ్,అరుణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**రెడ్డిగూడెం జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):** పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ నందు కీ,, శే,, పాస్టర్ ప్రత్తిపాటి ఇస్సాకు - ఎలిజబెత్ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, కోడలు సుష్మా షారోను దంపతుల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవ జి విశ్వనాథ్, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, డైరెక్టర్ హన్న, గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో ఆపరేషన్ డీ సిల్టింగ్ నిర్వహిస్తున్న నగర కమిషనర్

■ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్స్ ను పరిశీలించిన నగర కమిషనర్ స్వప్నిల్





**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు కానీ, వాహనదారులు కానీ వర్షం వల్ల రోడ్లమీద నిండి ఉన్న నీళ్లతో ఇబ్బంది పడకుండా, వర్షపు నీటి వల్ల పెరుగుతున్న ట్రాఫిక్ ఇక్కట్లు తప్పించడానికి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ "ఆపరేషన్ డీ సిల్టింగ్" నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలో జరుగుతున్న డీ సిల్టింగ్ పనులను శనివారం ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అజితసింగ్ నగర్ -కండ్రిక నుంచి ఐఆర్ఆర్ డిస్నీల్యాండ్ మీదుగా రైల్వే ట్రాక్ దగ్గర గల సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉన్న మేజర్ ఔట్ ఫుల్ డ్రయిన్స్ లో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. ముస్తాబాద్ 33 తూములు ద్వారా ఔటఫాల్ డ్రైన్ లో నీటి ప్రవాహం రైల్వే వారి మూడవలైను నిర్మాణ పనుల వల్ల భంగం కలగడంతో రైల్వే వారితో సంప్రదింపులు జరిపి, నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నల్ తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థిని



**అనుమసముద్రంపేట జూన్ 15 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలోని ప్రాధమికోన్నత పాఠశాలలో చదువుతున్న సిహెచ్ వైష్ణవి అనే విద్యార్థిని ఎన్ ఎం ఎం ఎస్ జాతీయస్థాయి స్కాలర్ షిప్ ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు. 2023 – 2024 జరిగిన పరీక్షల్లో సిహెచ్ వైష్ణవి జాతీయస్థాయి స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ స్కాలర్ షిప్ 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు నాలుగు సంవత్సరాల పాటు వస్తుందని తెలిపారు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని పేర్కొన్నారు. అలాగే 2021 –2022 సంవత్సరంలో ఎం జస్వంత్ ఈ యజ్ఞ విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ జాతీయస్థాయి స్కాలర్ షిప్ తమ పాఠశాల నుండి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి ని ఎంఈఓ జ్యోతి ఎంఈఓ2 డి సాయి ప్రసాద్ పాఠశాల హెచ్ఎం హరిప్రసాద్ ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ జూన్ 15 (వార్తాప్రభ)** : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శనివారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# రెండో రోజు శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజనులో కొండప్రాంతంలో ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం లో చతుర్ద వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా రెండవ రోజున సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి కళ్యాణము మరియు ప్రధాన దేవతలకు అనుష్టానములు పారాయణా హోమము బలిహరణ విమాన గోపురం దేవతామూర్తులకు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యం, అర్చకులు చింతలపాటి పవన్ కుమార్ లు భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆలయంలోకి భక్తులకు అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు.

# చంద్రబాబు నాయుడు గారూ మీ మొదటి సంతకం సామాజిక మోసంపై చేశారు.

■ ఉప ముఖ్యమంత్రి పదవుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లింలకు అన్యాయం చేశారు
■ చంద్రబాబు నాయుడు గారు 2014 నుంచి 2019 మధ్య ఇద్దరినీ ఉప ముఖ్యమంత్రులు గా చేశారు.



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2024లో జగన్మోహన్ రెడ్డి కి మించి మీరు సామాజిక న్యాయం చేయాలి కదా కానీ బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లింలకు ఎందుకు మొండి చేయి చూపించారని వైయస్సార్సీపీ నేత పోతిన వెంకట మహేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ ఏర్పాటు పై తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో ఆరోపించారు. పోతిన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావంగానే సామాజిక న్యాయం ఎక్కడ అని సూటిగా ప్రశ్నిస్తున్నాని,చంద్రబాబు నాయుడు మీ మొదటి సంతకం సామాజిక మోసంపై చేశారని,ఉప ముఖ్యమంత్రి పదవుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లింలకు అన్యాయం చేశారని చంద్రబాబు నాయుడు 2014 నుంచి 2019 మధ్య ఇద్దరినీ ఉప ముఖ్యమంత్రులు గా చేశారని,ఒకరు నిమ్మకాయల చినరాజప్ప, కాపు సామాజిక వర్గం ,కే వి కృష్ణమూర్తి బీసీ గౌడ్ సామాజ వర్గానికి ఇచ్చారని మీ తర్వాత జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తూ మీ కన్నా భిన్నంగా మీరు ఇద్దరికీ ఇస్తే జగన్మోహన్ రెడ్డి పిల్లి సుభాష్ చంద్రబోస్ – గౌడ ,అళ్ల నాని– కాపు,పాముల పుష్ప శ్రీవాణి– ఎస్సీ,అజ్త్ బాషా షేక్ బేపారి– ముస్లి,కె నారాయణ స్వామి –ఎస్సీ,ధర్మాన కృష్ణ దాస్ వెలమ,బూడి ముత్యాల నాయుడు– బీసీ వెలమ,కొట్టు సత్యనార్యణ – కాపు, రాజన్న దొర పీడిక– ఎస్టీ పదిమందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారని ఆయన ఐదేళ్ల పాలనలో బీసీ ఎస్టీ మైనార్టీ కాపు సామాజిక వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి ఆ సామాజిక వర్గాల ఆత్మగౌరాన్ని పెంచారని సామాజిక న్యాయం చేశారని, పోతిన గుర్తు చేశారు. 2024లో జగన్మోహన్ రెడ్డి కి మించి మీరు సామాజిక న్యాయం చేయాలి కదా? కానీ బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం వర్గానికి ఉపముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా కేవలం పవన్ కళ్యాణ్ కి మాత్రమే ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి మీరు బీసీలను ఎస్సీలను ఎస్టీలను ముస్లింలను మీరు అవమానించిన మాట వాస్తవం కాదా అని,బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదో ఈ రాష్ట్ర ప్రజలందరికి కూడా మీరు సమాధానం చెప్పాలని పోతిన డిమాండ్ చేశారు. మీరు కష్ట కాలంలో ఉన్నప్పుడు మీ పార్టీలను మోయాల్సి వచ్చినప్పుడు మీరు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కేసులు పెట్టించుకోవలసి వచ్చినప్పుడు బీసీలు ఎస్సీలు ఎస్టీలు కాపులు ముస్లింలు అందరూ మీకు కావాలని ,కానీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రం ఈ వర్గాలకు ఎందుకు సముచిత స్థానం కేటాయించలేదు దీనికి సమాధానం చెప్పాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి కన్నా మీరు మిన్నగా సామాజిక న్యాయం చేయాలి అంటే మీరు అంతకుమించి క్యాబినెట్లో బీసీ ఎస్టీ ఎస్సీ ముస్లింలు కాపులకు స్థానాలు కేటాయించాలని కేటాయించకుండా ఉపముఖ్యమంత్రి హోదానే ఈ వర్గాలకి ఇవ్వలేదంటే మీరు వారిని అవమానించినట్టే కదా దీనిపై రాష్ట్ర ప్రజలతో పాటుగా ఈ వర్గాల వారికి సమాధానం చెప్పాలని తాము డిమాండ్ చేస్తున్నామని జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి అద్భుతమైనటువంటి సామాజిక మార్పు, సామాజిక న్యాయాన్ని ఇప్పటికైనా సరే బిసి ఎస్టి ఎస్సీలు ముస్లింలు కాపులు గుర్తించాలని కాపు సామాజిక వర్గానికి అత్యధిక స్థానాలు కేటాయించింది కూడా జగన్మోహన్ రెడ్డి గారే అన్న వాస్తవాన్ని గ్రహించాలని పోతిన విడుదల చేసిన వీడియో లో పేర్కొన్నారు.

# వృద్ధులకు ఆప్యాయత, ప్రేమానురాగాలను పంచుదాం

■ సమష్టి కృషితో వృద్ధులపై వేధింపుల నివారణకు పాటుపడదాం ■ వృద్ధుల సంక్షేమ చట్టాల పటిష్ట అమలుపై ప్రత్యేక దృష్టి ■ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు





**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వృద్ధులకు ఆప్యాయత, ప్రేమానురాగాలను పంచుదామని.. వారి శ్రేయస్సుతోనే సమాజానికి ఉషస్సు అని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రపంచ వృద్ధులపై వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ, గాంధీనగర్, హోటల్ ఐలాపురంలో ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. తొలుత ఐలాపురం హోటల్ వద్ద కలెక్టర్ ఎస్.డిల్లీరావును మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య సత్కరించారు. అదే విధంగా కలెక్టర్ డిల్లీరావు.. ఐలాపురం వెంకయ్యను సత్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్ (ఐఎన్పీఈఏ) స్వచ్ఛంద సంస్థ తొలిసారిగా 2006, జూన్ 15న ప్రపంచ వృద్ధులపై వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యానికి, ఆర్థిక భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరముందని.. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో వృద్ధులు గౌరవప్రద జీవితానికి భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం–2007, వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించి.. వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వేధింపులకు సంబంధించి వృద్ధుల ఫిర్యాదులపై డివిజన్ స్థాయిలో సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై నాణ్యమైన చర్చలతో మంచి ఫలితాలు వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గొప్ప కుటుంబ వ్యవస్థకు నిలయమైన మన దేశంలో వృద్ధులపై వేధింపుల ఘటనలు చోటుచేసుకుంటుండటం దురదృష్టకరమని.. వీటికి కారణాలను గుర్తించి, సరైన కార్యాచరణ ద్వారా వేధింపులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా మెరుగైన సమాజం నిర్మితమవుతుందని.. కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా దేశ సామాజిక ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన, అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి జిల్లాలో విశేష కృషి: ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరు బాబూరావుఎన్టీఆర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు గారి నేతృత్వంలో వృద్ధుల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరు బాబూరావు అన్నారు. వృద్ధులకు సామాజిక భద్రతా పెన్షన్ మొత్తాన్ని రూ. 4 వేలకు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏటా జరుపుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వృద్ధులపై వేధింపులకు పాల్పడకుండా సామాజికంగా రావాల్సిన మార్పులు, అన్ని వర్గాల సమష్టి కృషి, వృద్ధ మిత్ర కార్యక్రమం అమలు, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాల అమలు, న్యాయ సహాయం, వినూత్న అవగాహన కార్యక్రమాలు, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం తదితరాలపై వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, హెల్పేజ్ ఇండియా ప్రతినిధి లంకపల్లి మృణాల్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చంద్రమౌళి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డాక్టర్ బి.కీర్తి, డాక్టర్ సీఎల్ వెంకటరావు, సీవీ బాబు, ప్రజా కళాకారులు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎన్.డి. పి పనులు సత్ఫలిస్తున్నాయి.

■ 30 శాతం పనులు వెంటనే పూర్తి చేయండి ■ జిహెచ్ఎంసి అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





**హైదరాబాద్/ఎల్బీనగర్, జూన్15(వార్తప్రభ):** హైదరాబాదులోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్.ఎన్.డి.పి మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎస్.ఎన్.డి.పి పనుల్లో భాగంగా బాక్స్ డ్రైన్స్, ట్రంక్ లైన్ నిర్మాణాలు 70% పనులు పూర్తయ్యాయని,వీటితో మెరుగైన ఫలితాలు పొందుతున్నామని అన్నారు. మిగతా 30% పనులు వేగంగా పూర్తి చేయగలరని సమీక్షలో అధికారులకు పూర్తి వివరాలతో వివరించారు. చీఫ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అశోక్ రెడ్డి,కృష్ణయ్య,శ్రీనివాస్,కార్తీక్ మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్,జిట్టా రాజశేఖర్ రెడ్డి,నాయకులు సత్యంచారి,శ్రీనివాస్ నాయక్,రవిముదిరాజ్,పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర,నాగారం,జూన్,15:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న ను శనివారం నాడు వారి కార్యాలయంలో తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు చక్రపాణి గౌడ్,రామ్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, శ్రీను, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి యాదవ్ కలిసి అభినందనలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ ఏపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ బట్టా రమేష్ యాదవ్, బట్టా గిరీష్ యాదవ్ తదితరులు **వార్తా ప్రభ, విజయవాడ**

# శ్రీరామ్ మినరల్స్ యాడ్ పై మైనింగ్ అధికారులు దాడులు




**చేజర్ల జూన్ 15 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదురూపల్లి సమీపంలో ఉన్న జడ్పిటిసి పీర్ల పార్థసారధికి చెందిన శ్రీ రామ్ మినరల్స్ యాడ్ పై శనివారం అకస్మాత్తుగా మైనింగ్ అధికారుల దాడులు చేశారు. అక్కడ ఉన్న ప్రోక్జైన్ తో పాటు యాడ్ ని మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. సంబంధిత యాడ్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ దాడులలో చేజర్ల మండల తహశీల్దారు మరియు స్థానిక మండల ఎస్సై ఎన్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదంతా 579 సర్వే నంబర్లో పనిచేస్తున్న ప్రోక్జైన్ ఇల్లీగల్ స్టాక్ ని తీసుకుని అక్రమంగా చేస్తున్నట్లు తేలడంతో సంబంధిత సర్వే నంబర్ కి గల యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు మైనింగ్ వారు తెలిపారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన - మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్,



**జవహర్ నగర్, జూన్,15 :(వార్తా ప్రభ )**జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అందరికీ మెరుగైన వైద్యం అందాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను మున్సిపల్ తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లావణ్య సతీష్, డాక్టర్ సుష్మ, ఆసుపత్రి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# మనసు మాటల ముత్యాలు




వద్దు వద్దు వైరం
ముద్దు మైత్రి బంధం
కలసిమెలసి ఉంటే
అదే చూడ అందం
క్షమాగుణం గొప్పది
ప్రతీకారం చెడ్డది
సత్సంబంధాలకు
ప్రేమతత్వం మంచిది
భగవంతుని సన్నిధి
అదే మనకు పెన్నిధి
దైవనామ ధ్యానం
సాటిలేని ధననిధి
బాలలున్న సందడి
లేదు లేదు అలజడి
మహిలో ఘనం! ఘనం!
స్ఫూర్తినిచ్చు నడవడి


**-గద్వాల సోమన్న**
9966414580

# ఆనాడు రాజకీయ రంగ ప్రవేశం లో పదవి కోసం కాదు ప్రశ్నించడాని అన్నావు

నేడు ప్రశ్నించే హెూదా ఉన్న పదవిలో ఉన్నావు

నీ హెూదా పెరిగింది ఇక రాష్ట్రానికి ప్రత్యేక హెూదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించు

డిప్యూటీ సి ఎమ్ పవన్ కళ్యాణ్ కి నేటి గాంధీ బహిరంగ లేఖ



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డిప్యూటీ సి ఎమ్ గా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ కి నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ బహిరంగ లేఖ రాశారు. దాన్ని పవన్ కళ్యాణ్ చిరునామా కి శనివారం పోస్టు చేశారు. ఆలేఖలో ఆయన పవన్ కళ్యాణ్ కర్తవ్యాన్ని గుర్తు చేస్తూ రాయడం జరిగింది. నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పదేళ్లు దాటినా రాని ప్రత్యేక హెూదా అంశం ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్ తొలిసారిగా రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కొత్తలో తాను పదవి కోసం రాజకీయాల్లోకి రాలేదని పాలకులు పరిపాలనా విధానం గాడి తప్పినప్పుడు ప్రశ్నించడానికే వచ్చానని అనేక బహిరంగ సభల్లో పదే పదే బల్ల గుద్ది ప్రసంగించారనే విషయాన్ని నేటి గాంధీ ప్రస్తావించారు. ఐతే గతంలో రెండు చోట్ల ఓడిపోయారు. ఆరోజు ఎంతబాధపడ్డారో మీరు మీ బాధను ఓటర్లతో పంచుకున్నారు. ఇప్పుడు ఎదురు లేని ప్రజా తీర్పు వచ్చింది. శాసనసభ లోప్రతిపక్షం లేని ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక హెూదాలేని ఆంధ్రప్రదేశ్, గా మారకోడదు.అనాథులైన ఆంధ్రప్రజలకు అయ్యా పవన్ కళ్యాణ్ గారు నేడు మీరే దిక్కు .మీరు 2019ఎన్నికల్లో రెండు స్థానాలలో పోటీ చేసి ఓడిపోయారు. నాకు ఎంత భాదగాఉంటుంది. ఈ సారి అయినా గెలిపించండయ్యా అని ప్రచార సమయంలోమీ మాటలకి ప్రజలు జాలితో మీకు గొప్ప విజయాన్ని అందించినదిఎవరు మరువులేము. అలాంటి వారు మీ పై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చెయ్యొద్ద ని నేటి గాంధీ డిప్యూటీ సిఎం కి సలహా ఇచ్చారు..మరి జగన్ గారు 175 కు 175– మనమే తెచ్చుకుంటాం అన్నప్పుడుఅది, ప్రజాస్వామ్య పద్ధతి కాదు అన్నదే నా భావం. 2024 ఎన్నికలప్రచారంలో నా ప్రసంగం కూడ అలాగే, ఆయన నియంత పాలన విధానాన్నితప్పు అని అన్నాను. 2014 ఎన్నికలలో అందుకే జగన్ కి ప్రతిపక్ష హెూదా కూడ దక్కకుండా చేసారు ఆంధ్రప్రజలు.మరి, మీకు అత్యున్నత హెూదాని ఇచ్చిన విషయం మీరు మరచిపోకూడదు. అందులో ప్రతిపక్ష హెూదా! మరి మాకు ఎంత భాదగా వుంటుంది.పవన్ కళ్యాణ్ స్త్రీలకు రక్షణ కవచం మద్యపాన నిషేధం.మరి ఇప్పుడు ప్రత్యేక ఇందుకు పోరాడేదెవరు? మీరు ఇక ప్రశ్నించలేరా?ప్రశ్నించగలిగితే మొట్టమొదటిగా కేంద్రాన్ని ప్రశ్నించండిప్రత్యేక హెూదా కొరకు.పోరాడేనాయకుడె వరో...ఏమవుతుందో తెలియని ప్రజలు! మరి ప్రశ్నించే వారెవరూ పోరాడే నాయకుడెవరో.... మన ప్రజల కోసమే నేను పోరాడుతానని మీరు ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చాలని మీకు వినయంతో వివేకంతో విన్నపించుకుంటున్నాను.అని నేటి గాంధీ తాను రాసిన రేఖలో పేర్కొన్నారు.

# డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**జవహర్ నగర్,జూన్,15:(వార్తా ప్రభ)**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పలుప్రాంతాలలొ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమర్క గారి జన్మదిన వేడుకలు ఘనంగ చెప్పటారు,ఈ సంధర్బంగా జవహర్ నగర్ కార్పొరేషన్ మరియు దమ్మాయిగూడ, నాగారం, పరిదిలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ కూడళ్లలో అంబేడ్కర్,జగ్ జీవన్ రామ్



విగ్రహానికి పూల మాలలు వేసి పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిద ప్రజాసంఘాల నాయకులు, కులాలకు మతాలకు అతీతంగా చాలా పెద్దసంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆదర్శ వృద్ధాశ్రమంలొ వృద్దులకు పండ్లు పంపిణీ చేసి ఉదయమే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో జరుపుకుంటు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కు రాబోయే తరాల యొక్క తల రాతలు మారే విదంగా ప్రణాళికలు రచించి తన మెదో సంపతితో బంగారు బాటలు వేస్తారని కొనియాడారు, సొనియా గాంధీ, ప్రజా యుద్ద నౌక గద్దర్ అన్న ఇచ్చిన ధైర్యంతో మల్లికార్జున్ ఖర్గే,రాహుల్ గాంధీ అండ దండల ఆశీస్సులతో తెలంగాణ పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలబడి పార్టీ దశ దిశను మార్చి అదికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు,ఇలాంటి మహెూన్నతమైన,సాహసోపేతమైన కార్యంలో తన వంతు భాధ్యత పోషించి విజయవంతం చేసినందుకు చాలా సంతోషంగా,తృప్తిగా ఉందని తెలియజేశారు,అలాగే ఈ సంధర్భంగా కార్యక్రమానికి జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వీర భాస్కర్ రావు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మొగిలిపాక వెంకటేశ్, సీనీయర్ నాయకులు నాగరాజు, కొమ్మ రాజ్ సత్య నారయణ, రమేశ్ మొగిలిపాక, వేణుగోపాల్ ఆర్.ఎం.పి శ్రీను,వెంకటేశ్,బాల కిషన్, అభిమాన నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ సంఘం నేత ఋషి క్రియో కారు ప్రారంభించిన ఏం ఎల్. ఏ



**ఎల్.బి.నగర్,జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం నగరంలోని వారి నివాసంలో తెలంగాణ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.భి.ఋషి తీసుకున్న కియా కార్ ను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ సురేందర్ రెడ్డి, వి.సి.ఎం ఈవెంట్స్ అధినేత కిట్టు, నగేష్ పాల్గొన్నారు.

# మొదటి సంతకంతో ఐదు హామీల అమలు

- దక్షతకు ఇదే నిదర్శనం!!!
- సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం... కొనకళ్ళ నారాయణరావు!!!




**మచిలీపట్నం జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):**మొదటి సంతకంతోనే అయిదు హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మాజీ పార్లమెంట్ సభ్యులు కృష్ణా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ కార్యాలయం లో శుక్రవారం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నూతన మంత్రివర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మెగా డీఎస్సీపై చంద్రబాబు మొదటి సంతకం చేసారని, తద్వారా 16 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వనున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు నేడు పేరుతో రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని అదే నేడు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తోందని అన్నారు. ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం చంద్రబాబు ప్రజల ఆస్తులను కాపాడారన్నారు. రూ.3000 పెన్షన్ ఇస్తానని అవ్వా,తాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ళ సమయం తీసుకున్న జగన్ పాలన తమది కాదని ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ని రూ.4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నెల నుంచి రూ.1000 పెంచి వచ్చే జూలై నెలలో రూ.7000 తెలుగుదేశం ప్రభుత్వం అందజేయనుందని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను రద్దు చేసి పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని, నేడు మళ్ళీ రూ.5కే భోజనం పెట్టేందుకు అన్నాక్యాంటీన్లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసిన చంద్రబాబు పేదల పాలిట దేవుడయ్యాడని తెలిపారు. స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారన్నారు. జగన్ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన భాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా వెంకటేశ్వర ప్రసాద్, బత్తిన దాస్, లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం-కొల్లు!!!



**మచిలీపట్నం జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):**ఎన్నికలలోఅఖండ విజయం సాధించి రాష్ట్ర గనులు అండ్ జియాలజీ, ఎక్సైజ్ శాఖలమంత్రిగా భాద్యతలు స్వీకరించిన అనంతరం మచిలీపట్నంలో శనివారం బందరు కోట శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన శ్రీ సుదర్శన హెూమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వరీ పీఠం హైదరాబాద్ నిర్వాహకులు, వేదపాఠశాల వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ శివ ప్రసాద్ శర్మ, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కృష్ణా జిల్లా కన్వీనర్ పీ. వీ ఫణి కుమార్, తెలంగాణ బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి కొల్లు రవీంద్ర ని కలిసి బ్రాహ్మణ, అర్చక, పురోహిత వర్గాల ను ఆదుకోవాల్సిందిగా ఆర్థికంగా వెనకబడిన బ్రాహ్మణుల కు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి బ్రాహ్మణ అభ్యున్నతికి పాటుపడాల్సిందిగా శివప్రసాద్ శర్మ, పి. వి. ఫణి కుమారులు మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. అందుకు మంత్రి రవీంద్ర స్పందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అలాగే వేద పండితులు, అర్చక, పురోహితుల సమస్యలని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంత్రి రవీంద్ర తన వంతు సహాయం తప్పకుండా అందిస్తానని అన్నారు అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి బ్రతుకు తెరువు కోసం వెళ్లిన ప్రతీ ఒక్క బ్రాహ్మణులు తమ సొంత ఖర్చులు పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ కు వచ్చి రాష్ట్ర అభివృద్ధికోసం ఓటు వేసి తెదేపా గెలుపుకి సహకరించారని వారందరికీ ఎన్డీఏ కూటమి తరుపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాని మంత్రి రవీంద్రతెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ శర్మ, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా మంగళంపల్లి భాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు

# విజయవాడ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ఏర్పాటు

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ■ విజయవాడ–ముంబై సర్వీసు ప్రారంభం
- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్, ఎంపి వల్లభనేని బాలశౌరి
- వ్యాపారస్తులకు ఇది శుభ పరిణామం ■ మెరుగైన ఎయిర్ సర్వీస్ లు తెచ్చేందుకు కృషి



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతికే తలమానికంగా వున్న విజయవాడ ఎయిర్ పోర్ట్ ను మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్నట్లు విజయవాడ ఎయిర్ పోర్ట్ అథారిటీ వైస్ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చెప్పారు. విజయవాడ ఎయిర్ పోర్ట్ లో ఎయిరిండియా సర్వీసు విజయవాడ నుంచి ముంబై కి ప్రారంభమయ్యాయి. ఈ సర్వీసును ఎయిర్ పోర్ట్ అథారిటీ చైర్మన్ హెూదాలో ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎయిర్ పోర్ట్ అథారిటీ వైస్ చైర్మన్ హెూదాలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ లోని డొమిస్టిక్ టెర్మినల్ లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎమ్.లక్ష్మీకాంత్ రెడ్డి, ఎయిర్ ఇండియా స్టేషన్ మేనేజర్ పార్థసారధి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రయాణీలకు బోర్డింగ్ పాస్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూవిజయవాడ విమానాశ్రయం నుంచి దేశవ్యాప్తంగా విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తాయని, అలాగే




ఇంటర్నేషనల్ ఫ్లైట్ సర్వీసులు కూడా అందుబాటులో రానున్నాయని తెలిపారు. ఈ ఎయిర్ పోర్ట్ లో కొత్త టెర్మినల్ ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలనుకుంటున్నారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి కూడా తెలపటం జరిగింది.. ఆ టెర్మినల్ పనులు త్వరత్వరగా పూర్తి చేసేందుకు రెండు మూడు రోజుల్లో సమీకా సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. విజయవాడ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయటంతో పాటు దేశ విదేశాలతో విమాన సర్వీసుల కన్టెవిటీ పెంచే విధంగా చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో విధ్వంసం మాత్రమే జరిగింది. ఆ విధ్వంసంలో భాగంగానే కొన్ని ప్రాంతాల విమాన సర్వీసులు రద్దు చేయటం జరిగింది.గతంలో సింగపూర్ కి ఇక్కడి నుంచి డైరెక్ట్ విమానం వుండేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఇందుకోసం సమీక్షా సమావేశాలు కూడా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ముందుగా ఎయిరిండియా సంస్థ ద్వారా విజయవాడ–ముంబై కి ఇక్కడ నుంచి విమాన సర్వీసులు పునరుద్దరించారు. ఇందుకోసం ఎయిర్ పోర్ట్ అథారిటీ చైర్మన్, ఎంపి బాలశౌరి ఎప్పటి నుంచో కృషి చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలోని వ్యాపారస్తుల అవసరాల గుర్తించి ఈ సర్వీసులు ప్రారంభమయ్యేందుకు సహకరించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి బాలశౌరి, ఎయిరిండియా సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకంటే ముందు ఎంపి బాలశౌరి మాట్లాడుతూ విజయవాడ –ముంబై విమాన సర్వీసు వల్ల ఎంతో మంది ప్రయాణీకులకి ఉపయోగంగా వుంటుందన్నారు. ఆర్థిక రాజధాని అయిన ముంబైకి రెండుగంటల్లో చేరుకోవచ్చునని తెలిపారు. వ్యాపారస్తులకి ఈ సర్వీసు ఎంతో ప్రయోజనకరంగా వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దుండీ రాకేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, రాష్ట్ర కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఎన్టీఆర్ జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.సాయి చరణ్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ తమీమ్ హన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం కడవరకు పోరాడిన నేత కామ్రేడ్ టి సుబ్బారెడ్డి

టి సుబ్బారెడ్డి ఐదో వర్ధంతి సభలో పలువురు వక్తలు



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సిఐటియు నగర అధ్యక్షులుగా విజయవాడ కార్పొరేటర్ గా సీనియర్ ప్రధాన కార్యదర్శిగా 50 ఏళ్ల పాటు పనిచేస్తూ ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ టి సుబ్బారెడ్డి ఐదవ వర్ధంతి శనివారం భవానిపురం ఐరన్ యార్డు హెూల్సేల్ మార్కెట్లో నిర్వహించారు. ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం సీతారాములు సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు . యుటిఎఫ్ మాజీ నాయకులు కామ్రేడ్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఠా కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం కోసం ముఠా కార్మికుల సాంప్రదాయ హక్కుల కోసం పని భద్రత కోసం నగరంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ సుబ్బారెడ్డి ఎర్రజెండా కార్మిక రాజ్యం కోసం ఎత్తిన జెండా విడవకుండా తుది శ్వాస విడిచే వరకు కార్మికుల పక్షాన పోరాడిన కార్మిక యోధుడు కామ్రేడ్ టి సుబ్బారెడ్డి అని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కార్పొరేట్ బడా బాబుల లాభాల కోసం హరించే లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగా కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సర్వీస్ గ్రాట్యుటి వంటి పథకాలు అమలు చేయాలని కోరారు. ముఠా పని ప్రదేశాల్లో భోజన శాలలు విశ్రాంతి గదులు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి.కార్మికుల కుటుంబాల్లో అందరికీ బీమా అమలు జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. ఇల్లు లేని కార్మికులకు ఇల్లు కేటాయించాలి. వారి బిడ్డలకు ఉచిత విద్య కేజీ టు పీజీ వరకు అందించాలి. ముఠా ఆటోలపై పోలీస్ ఆర్టిఏ అక్రమ కేసులు అరికట్టాలి.ఈ కార్యక్రమంలో యూనియన్ నగర నాయకులు రోశయ్య ఏ వెంకటేశ్వరరావు శ్రీనివాస్ కే వెంకటరమణ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి, రాజమహేంద్రవరంలో ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు



**హైదరాబాద్, జూన్ 15, (వార్త ప్రభ ప్రతినిధి):** భారతదేశంలో 3వ అతి పెద్ద, దక్షిణ భారత దేశంలోని ప్రముఖ ఐవి ఫ్ చైన్ గా ఉన్న ఫెర్టీ 9 ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, రాజమహేంద్రవరంలో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ క్లినిక్ లను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో దశాబ్దానికి పైగా కార్యకలాపాలతో ఏడు సంతానోత్పత్తి కేంద్రాల ద్వారా సంతానం లేని జంటలకు విశ్వసనీయ భాగస్వామిగా ఫెర్టీ 9 సేవలను అందిస్తోంది. ఈ రెండు కొత్త యూనిట్ల ప్రారంభంతో దక్షిణ భారత దేశంలో మరింతమందికి నైపుణ్యంతోకూడిన అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలు అందుబాటులోకి రానున్నాయి. “తిరుపతి, రాజమండ్రిలో మా కొత్త కేంద్రాలను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్లలో మేము అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐ వి ఎఫ్ చైన్ గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానని ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సి ఈ ఓ వినేష్ గాధియా అన్నారు. ఫెర్టీ 9 వారసత్వం, నిబద్ధత గురించి మాట్లాడుతూ “ఈ విస్తరణ మరిన్ని కుటుంబాలకు అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలు, కారుణ్య సంరక్షణను అందించడం మా మిషన్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇప్పటి వరకు 12,000 విజయవంతమైన గర్భాలతో, మా బృందం మా శ్రేష్ఠత వారసత్వాన్ని కొనసాగించడానికి, మరింత మంది జంటలు వారి తల్లిదండ్రుల కలలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందన్నారు.”ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ “తిరుపతి, రాజమహేంద్రవరం లో ప్రతి జంటకు సమర్థవంతమైన చికిత్స ప్రణాళికలను అందించడానికి మా బృందం సిద్ధంగా ఉందన్నారు. ఈ కొత్త కేంద్రాలు భద్రత, పారదర్శకత, కారుణ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సహాయక సంతానోత్పత్తి చికిత్సలలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం నిబద్ధతకు పొడిగింపు అన్నారు.రాజమండ్రిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సౌమ్య వరుడు మాట్లాడుతూ “రాజమండ్రి ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్లో, ఈ ప్రాంతంలో సంతానోత్పత్తి సంరక్షణను మార్చే అధునాతన సాంకేతికతను మేము కలిగి ఉన్నాము. ప్రతి చికిత్సా ప్రణాళిక మా రోగుల ప్రత్యేక అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించబడిందని నిర్ధారించడానికి మేము ప్రయత్నిస్తాము, వారికి పరిష్కారాలను మాత్రమే కాకుండా, తల్లిదండ్రులుగా మారడానికి వారి ప్రయాణంలో ఆశ మరియు అవగాహనను కూడా అందిస్తాము.రాజమండ్రిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ అశ్విని వుయ్యూరి మాట్లాడుతూ “అభివృద్ధి చెందుతున్న నగరమైన రాజమండ్రి నివాసితులకు నిపుణుల సంతానోత్పత్తి సంరక్షణను అందించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఇది కుటుంబాన్ని ప్రారంభించాలనుకునే జంటల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, అచంచలమైన అంకితభావం, ఇటీవలి శాస్త్రీయ పురోగతితో మా రోగులకు మార్గనిర్దేశం చేయడం, మద్దతు ఇవ్వడం గౌరవంగా ఉంటుందన్నారు.తిరుపతిలోని ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్లోని ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సునీత సాధు మాట్లాడుతూ ”మా పేషెంట్లు తల్లిదండ్రులు కావాలనే వారి కలను నెరవేర్చుకోవడానికి ఈ పరివర్తన ప్రయాణంలో భాగమైనందుకు నేను థ్రిల్గా ఉన్నాను. తిరుపతికి చెందిన ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టిలిటీ ట్రీట్మెంట్ల భవిష్యత్తును సూచిస్తుంది, ఇది ఆవిష్కరణ మ రియు రోగి–కేంద్రీకృత సంరక్షణకు ప్రాధాన్యతనిస్తుంది. బృందం ఖచ్చితమైన రోగ నిర్ధారణపై దృష్టి పెడుతుంది. ప్రతి రోగి వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా చికిత్స ప్రణాళికను పొందేలా చూస్తుంది. తిరుపతిలోని ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ దీప్తి దామోదర మాట్లాడుతూ, ”తిరుపతిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్లో సాంకేతికత, రోగి అనుభవం రెండింటిలోనూ శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి రోగి ప్రయాణం, వారికి తగిన మద్దతు, సంరక్షణతో అందేలా చూడడమే మా లక్ష్యమన్నారు.

# గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఉన్న అందమైన ఆర్ ఆర్ ఆర్ విజ్ఞాన కేంద్రంను త్వరగా అందుబాటులోకి తీసుకురండి

కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు.



**విజయవాడ పశ్చిమ జూన్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ఎలా జరుగుతుంది, వ్యర్థ పదార్థాల నుండి ఉపయోగపడే వస్తువులను ఎలా తయారు చేస్తున్నారు అన్న దాని గురించి ప్రజలకు, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించే మ్యూజియం, ఆర్ ఆర్ ఆర్ విజ్ఞాన కేంద్రం త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని , శనివారం అజిత్ సింగ్ నగర్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో గల ఆర్ ఆర్ ఆర్ విజ్ఞాన కేంద్రం ను పరిశీలించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఫ్లవర్ వేస్ట్ మేనేజ్మెంట్, విండో కంపోస్టింగ్, వర్మి కంపోస్ట్ ప్లాంట్, బయో మిథనేషన్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మ్యానేజ్మెంట్ ప్లాంట్ల, మినీ సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, మాట్రేస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సి,డి వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్ ల గురించి త్రీడి పద్ధతిలో ప్రతేక్షంగా విద్యార్థులకు, పిల్లలకు, ప్రజలందరికీ సమాచారాన్ని చూపించి వ్యర్థ పదార్థాల నిర్వహణ లో అవగాహన పెంచడమే ఆర్ ఆర్ ఆర్ విజ్ఞాన కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం అని కమీషనర్ అన్నారు.

# ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను కలిసిన కమిషనర్, అధికారులు



**కాకినాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు వివిధ విభాగాల అధికారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక విద్యుత్ నగర్ లోని చెల్లా ఫంక్షన్ హాల్ లో ఎంపీ ని కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి కాకినాడ నగరాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేద్దామని సూచించారు. ఎంపీ ని కలిసిన వారిలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, ఎస్ఈ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్,కార్యదర్శి ఎం. ఏసుబాబు,ఎంహెచ్ఓ డా.పృద్విచరణ్,ఈఈ మాధవి, పలువురు అధికారులు ఉన్నారు.

# ప్రజలిచ్చిన బాధ్యతను మరిచిపోను - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ఇచ్చిన బాధ్యత మరిచిపోనని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ఢిల్లీ నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో పయనించేందుకు తన వంతు ఎనలేని కృషి చేస్తానని చెప్పారు. శనివారం కాకినాడ అచ్చుతాపురం రైల్వే గేటు దగ్గర ఉన్న లలిత ఫర్నిచర్ షోరూమ్ వద్ద జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అధికారానికి వచ్చిన సందర్భంగా లలిత అధినేత టీ లక్ష్మణస్వామి (రాంబాబు) ఆధ్వర్యంలో 164 స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సమాంతర పాలన రాష్ట్రంలో జరుగుతుందని చెప్పారు. తనకు పార్లమెంట్ పరిధిలో సుమారు రెండున్నర లక్షల పైగా మెజార్టీ వచ్చిందని వైసీపీ దుష్ట ఆలోచన వల్ల మరో 40 వేల వరకు మెజార్టీ తగ్గిందన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను మర్చిపోలేనన్నారు. అనంతరం స్వీట్స్ అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు కటకంశెట్టి బాబి, నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఇంకా దుగ్గన బాబ్జి, నక్క శ్రీహరి, అడబాల సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, నందమూరి వినోద్, కే రమేష్ కుమార్, నల్లం శ్రీనివాస్, చోడిశెట్టి శ్రీమన్నారాయణ తదితర టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధికి శుభాకాంక్షలు తెలియజేసిన "ఆళ్ళ"



**హనుమాన్ జంక్షన్,జూన్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఉదయం జలవనరుల శాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, తదితరులు ఆయనను కలిసి ఘనంగా దృశ్యాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ రావు కొలుసు పార్థసారథి తో మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం గృహ నిర్మాణ రంగాన్ని అటకెక్కించింది అని ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు స్వాంతన చేకూర్చాలని మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు.

## మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు కు శుభాకాంక్షలు తెలిపిన "ఆళ్ళ"



**విజయవాడ పశ్చిమ,జూన్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నిమ్మల రామానాయుడు విజయవాడ జల వనరుల శాఖ ఆవరణలో ఉన్న మంత్రి గారి క్యాంపు కార్యాలయానికి శనివారం ఉదయం మొట్టమొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా జలవనరుల శాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి తదితరులు మంత్రి నిమ్మల రామానాయుడు కు ఎదురేగి స్వాగతం పలికి దుశ్యాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మంత్రి నిమ్మల రామానాయుడు తో మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం జలవనరుల రంగాన్ని నిర్వీర్యం చేయటమే కాకుండా రైతులను జలవనరుల శాఖ కార్యాలయానికి రాకుండా అడ్డుకుంది అని ఐదు సంవత్సరాల తరువాత మాకు నిజమైన స్వతంత్రం వచ్చింది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారి సూచనలతో రాబోయే ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి అయ్యి జలవనరుల రంగానికి మహా వైభవం వస్తుంది అని తాము భావిస్తున్నట్లు చెప్పారు. దీనిపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ క్షేత్రస్థాయిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు రైతులు,జలవనరుల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మనకు ఇచ్చిన గురుతర బాధ్యతలను నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి రాష్ట్రంలో ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నారు.

# రాక్షస పాలననుండి విముక్తి కలగాలని, మొక్కుకున్న సాయి కళ్యాణి మూల్పూరి

● హనుమాన్ జంక్షన్ నుండి ద్వారకా తిరుమలకు





**హనుమాన్ జంక్షన్,జూన్ 15 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ, కూటమి అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా, వంగల పూడి అనిత హోంమంత్రి పదవి పొం దిన సందర్భంగా, గన్నవరం నియోజ కవర్గ ఎమ్మెల్యే గా యార్లగడ్డ వెంకట్రావ్ విజయాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నుండి ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధికి తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి కళ్యాణి మూల్పూరి పాదయాత్ర చేపట్టారు. ముందుగా హనుమాన్ ఆలయం లో పూజలు నిర్వహించిన సాయి కళ్యాణి అనంతరం పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను బాపులపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ సూర్యం, వేగిరెడ్డి పాపారావు, గండేపూడి నితీష్ ,వడ్డిల్లి లక్ష్మీ, ఆశాజ్యోతి ఇంచార్జ్ మాధవి,ఎనికెపల్లి రాఘవేంద్రరావు, ఆర్నేపల్లి వేంకటేశ్వరరావు, గండి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఏ. పి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : డాక్టర్ పి.ఏ.చంద్రశేఖరన్



**తిరుపతి ,జూన్ 15 (వార్తాప్రభ) :** ఏ పి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18 వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఏ.చంద్రశేఖరన్ శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 27 తేదీన గుంటూరులో 18 రాష్ట్ర మహాసభలు జరుగును.కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు.ఈ మహాసభల్లో వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చర్చించుట ప్రధానమైన 24 సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.గిరిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం బాలరాజు నాయుడు, బ్రాంచ్ అధ్యక్షుడు వీర కిరణ్ , కార్యదర్శి కె సి సుబ్రమణ్యం, ఎస్సీ/ ఎస్టీ, అసోసియేషన్ నాయకులు చంగల్ రయులు ,యూనియన్ నాయకులు భక్తవత్సలం, సిద్ధారెడ్డి , ప్రసాద్ బాబు చంద్రశేఖర్, సుమలత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన



**పెడన,జూన్ 15 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ శనివారం సాయంత్రం కలిశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. వీరిద్దరి మధ్య జిల్లా రాజకీయాల సంబంధించి కొద్దిసేపు చర్చ జరిగింది. భారీ మెజారిటీతో నాలుగవసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును వ్యాస్ అభినందించారు. అలాగే పార్టీ కోసం శ్రమించినందుకు వ్యాస్ ను కూడా ముఖ్యమంత్రి అభినందించారు. చింతలపూడిలో పార్టీ విజయానికి ధనవంతు కృషి చేసినందుకు కూడాసీఎం ప్రశంసించారు.

# మంత్రి దుర్గేష్ కు ఎమ్మెల్యే నానాజీ అభినందనలు





**కాకినాడ రూరల్,జూన్ 15 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గంలో పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖా మంత్రిగా నియమితులైన శుభ సందర్భంలో కందుల దుర్గేష్ ను రాజమండ్రిలోని వారి స్వగృహం నందు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమీక్షా సమావేశం



**జగ్గంపేట,జూన్ 15 (వార్తాప్రభ) :** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట నియోజకవర్గంలోని ఇంజనీర్లు, ప్రాజెక్టు డి ఈ గంగాధర్ ఈఈ మల్లికార్జునరావు, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణ రావు, గ్రామస్థాయి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కిర్లంపూడి మండలం సోమరాయణంపేటలో రైతు భరోసా కేంద్రం పూర్తి కాకుండా బిల్లులు చేయించిన దానిపై దానికి సంబంధించిన జేఈ, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ప్రశ్నించి దానిపై సమగ్ర విచారణ కావాలని కోరారు. ఇప్పటివరకు ఇంజనీరింగ్ వ్యవస్థ మండల స్థాయి వరకు ఉండేదని ఇప్పుడు గ్రామస్థాయి వరకు ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల నుంచి గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రైన్లు, కచ్చా డ్రైన్ల పనులపై పూర్తిగా అవగాహన తెచ్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఓ లెక్క ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు వర్కులపై పూర్తి అవగాహనతో పనులు చేయించాలని లేదంటే ఇక్కడ నుండి వేరేచోటకు వెళ్లిపోవచ్చని ఆయన అన్నారు. 15 రోజుల్లోగా మీ పరిధిలోగల రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ క్లినిక్ లు రోడ్లు వంటి పనులపై పూర్తి అవగాహన తెచ్చుకోవాలని అప్పుడు మళ్ళీ మరొక సమీక్ష ఏర్పాటు చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, కన్నబాబు, కందుల చిట్టిబాబు, పైడిపాల సూరిబాబు, అడబాలభాస్కర్ రావు, అడబాల ఆంజనేయులు, పాలకుర్తి ఆదినారాయణ, జంపన సీతారామచంద్ర వర్మ, పాఠం శెట్టి మురళీకృష్ణ, బస్వా చిన్న బాబు, కుర్ల చినబాబు, కాకిలేటి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 న జరిగే ఆర్ పి ఐ(ఎ) సమావేశాన్ని విజయవంతం చేయండి

● పేరం శివ నాగేశ్వరరావు గౌడ్



**విజయవాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** జూన్ 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటల కు విజయవాడలో జరగనున్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాలే(ఆర్ పి ఐ ఎ) నాయకులు, కార్యకర్తల సమావేశం జరగనుందనీ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాలే జాతీయ కార్యదర్శి, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి పేరం శివ నాగేశ్వర రావు గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏపి లో ఈ ఏడాది 2024 మే నెలలో జరిగిన శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నిక ల్లో తెలుగుదేశం పార్టీ మరియు బీజేపీ, జనసేన పార్టీ లు (NDA భాగస్వామి పార్టీలు) సంపూర్ణ అత్యధిక మెజార్టీ సాధించాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని 4వ సారి ముఖ్యమంత్రి పీఠం పై కూర్చోపెట్ట డం జరిగిందన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక అభినందనలతో ధన్యవాదములు తెలియజేస్తున్నానని పేరం శివ నాగేశ్వర రావు తెలిపారు.ఎన్ డి ఏ (NDA) భాగస్వామి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాలే జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రివర్యులు శ్రీరామదాస్ అత్వాలే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు చంద్రబాబు నాయుడు కి, అలాగే భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ లకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నా రు.నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మంత్రివర్యులు రాందాస్ అత్వాలే 2024 మే నెల 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విచ్చేసి కూటమి పార్టీ లకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్దలు వర్ల రామయ్య రాందాస్ అత్వాలే సమక్షంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాలే కి శాసనమండలిలో స్థానం కల్పిస్తామని మీడియా సమావేశంలో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే నేను ఈ ప్రకటన చేస్తున్నాను అని వర్ల రామయ్య మీడియా కు తెలియజేయడం జరిగిందని పేరం వెల్లడించారు.రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాలే నాయకులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి కి శాసనమండలిలో స్థానం కల్పిస్తామని వర్ల రామయ్య రాందాస్ అత్వాలే కి తెలియజేయడం జరిగిందన్నారు.జూన్ 22 వ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగే పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం అనంతరం ఎజెండా లో కొన్ని తీర్మాణాలు చేయడం జరుగుతుం దని శివ నాగేశ్వరరావు తెలిపారు.ఈ విషయంపై సీఎం ను కూడా కలిసినట్లు తెలిపారు.

**ఆర్ పి ఐ (ఎ )ఏ జెండా :** రాందాస్ అత్వాలే 2024 జులై లో హైదరాబాదు నగరానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమిటీలు కమిటీ సభ్యులు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర నాయకులు,కార్యకర్తలు అందరూ హాజరు కావలసిందిగా తెలియ చెప్పడం జరుగుతుందని,ఆర్ పి ఐ (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి కి శాసనమండలిలో స్థానం కొరకు పార్టీ తరపున ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర మంత్రి రాందాసు అత్వాలే కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని,ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని జిల్లాల కమిటీలు మరియు రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన వాగ్దానాలు,హామీలు ప్రజలకు చేరే విధంగా పార్టీ తరపున సమిష్టి కృషి చేయడం వంటివి తీర్మానం చేయటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ సమావేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అభిమానులు ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా పేరం శివ నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు.

# పీరియడ్స్ ఇరెగ్యులర్‌గా వస్తున్నాయా.. జాగ్రత్త ఈ వ్యాధి ఉందేమో..

VARTHAPRABHA HEALTH





వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

గర్భాశయ క్యాన్సర్, ఎండో మెట్రియల్ క్యాన్సర్ అనేది మెనోపాజ్ టైమ్‌లో చాలా మంది ఆడవారిని ఎఫెక్ట్ చేస్తుంది. దీని వల్ల పీరియడ్స్‌లో చేంజెస్ వస్తాయి. నేటి కాలంలో చాలా మందిని భయపెడుతున్న సమస్య క్యాన్సర్. టెక్నాలజీ ఎంత పెరిగి అడ్వాన్స్డ్ ట్రీట్‌మెంట్స్ వచ్చినప్పటికీ ఈ సమస్యని ముందుగానే గుర్తిస్తేనే ఫలితముంటుంది. రోగ నిర్ధారణ ఆలస్యమైతే సమస్య తీవ్రమై ప్రాణాపాయంగా మారుతుంది. నిజానికీ, మగవారు, ఆడవారిని ఇద్దరినీ ఎఫెక్ట్ చేసే క్యాన్సర్స్ ఉన్నాయి. ఇవి ముఖ్యంగా హార్మోన్స్ కారణంగా వస్తాయి. గర్భాశయం, ఎండోమెట్రియల్ క్యాన్సర్ ఆడవారిలో వచ్చే సాధారణ క్యాన్సర్స్‌లో ఒకటి. దీనిని ముందుగానే గుర్తిస్తే నయం చేయడం ఈజీ.

**ఎండోమెట్రియల్ క్యాన్సర్..** మెనోపాజ్ టైమ్‌లో వచ్చే అత్యంత సాధారణ క్యాన్సర్స్‌లో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ఒకటి. ఇది సాధారణంగా మెనోపాజ్ టైమ్‌లో వస్తుంది. అయితే, కొంతమందికి చిన్న వయసులోనే వస్తుంది. రక్తపోటు, ఊబకాయం, మధుమేహం ఉన్నవారికి ఈ ఎండోమెట్రియల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మీకు చిన్న వయసులోనే పాలిసిస్టిక్ అండాశయాలు, ఇరెగ్యులర్ పీరియడ్స్ ఉంటే ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, దీనిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం.

**మెనోపాజ్ తర్వాత..** కొంతమందికి మెనోపాజ్ తర్వాత కూడా కొద్దిగా బ్లీడ్ అవుతుంది. 40 ఏళ్ళ తర్వాత ఎక్కువగా బ్లీడింగ్, ఇరెగ్యులర్ పీరియడ్స్‌ని గమనించాలి. అద విధంగా, రెండు పీరియడ్స్ మధ్య వచ్చే బ్లీడింగ్‌ని కూడా గమనించాలి. శృంగార సమయంలో రక్తస్రావం ఉన్నా కూడా అనుమానమే. అయితే, కొందరికీ ఈ లక్షణాలు లేకుండానే క్యాన్సర్ వస్తుంది. కాబట్టి, చెకప్ తప్పనిసరి.

**టెస్టులు..** ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని కలవాలి. డాక్టర్స్ ప్రైమరీ టెస్ట్ తర్వాత పెల్విక్ అల్ట్రాసౌండ్ స్కాన్, ఎండోమెట్రియల్ బయాప్సీ, సర్వైకల్ బయాప్సీ వంటి సమస్యల్ని గుర్తించే టెస్టులు చేస్తారు. వ్యాధులని గమనిస్తే వీలైనంత త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకోవాలి.

**కారణమేంటో కనుక్కోవడం..** ముందు చెప్పుకున్న లక్షణాలు కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల కూడా రావొచ్చు. మీరు లక్షణాలని గమనిస్తే కారణాన్ని కనుక్కోవాలి. దీనికోసం గైనకాలజిస్ట్‌ని కలవండి. ముందుగానే గుర్తించి ట్రీట్‌మెంట్ చేయడం చాలా ముఖ్యం. రెగ్యులర్ చెకప్స్, శరీరంలోని అన్ని మార్పులు రోగ నిర్ధారణకి తప్పనిసరిగా నిర్ధారించాల్సిన విషయాలు

# క్షణాల్లోనే ముఖాన్ని మెరిపించే ఫేస్‌ప్యాక్..



స్కిన్ కాంతివంతంగా మెరవాలని ఎవరికీ మాత్రం ఉండదు చెప్పండి. అందుకోసం రాత్రిపూట ఓ ఫేస్‌ప్యాక్ వేస్తే బెస్ట్ రిజల్ట్స్ ఉంటాయి. ఆ ప్యాక్ గురించి తెలుసుకోండి.మొటిమలు, మచ్చలు లేని ముఖాన్ని చాలా మంది కోరుకుంటారు. దీని కోసం రాత్రిపూట పడుకునే ముందే కొన్ని పనులు చేయాలి. దీని వల్ల మంచి రిజల్ట్స్ ఉంటాయి. అందులో ముఖ్యంగా మేకప్ క్లీన్ చేసి ముఖాన్ని వాష్ చేసుకోవడం వల్ల స్కిన్ రీఫ్రెష్‌గా ఫీల్ అవుతుంది. ఆ తర్వాత్ ఎక్స్‌ఫోలియేట్ చేసి ఓ మాస్క్ కూడా వేయాలి. ఆ మాస్క్ ఏంటి? ఎలా తయారు చేయాలి? ఏమేం పదార్థాలు కావాలో తెలుసుకోండి.

**పసుపు..** పసుపుని చాలా మంది ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, కర్కుమిన్ చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. దీనిని రాయడం వల్ల చర్మ మంట తగ్గడమే కాకుండా చర్మం యవ్వనంగా మెరుస్తుంది.

**రోజ్ వాటర్..** రోజ్ వాటర్ కూడా మంచి టోనర్. దీనిని వాడడం వల్ల చర్మం మెరుస్తుంది. రోజ్ వాటర్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని రాత్రిపూట ముఖానికి రాస్తే చర్మం క్లీన్ అవుతుంది. దీని వల్ల నల్లని వలయాలు దూరమవుతాయి.

**అలోవెరా జెల్..** అలోవెరా జెల్ స్కిన్‌కి కావాల్సిన హైడ్రేషన్‌ని అందిస్తుంది. దీనిని రాయడం వల్ల పొడి చర్మం తగ్గి మొటిమలు కూడా తగ్గుతాయి. చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. అలోవెరా చర్మ రంగుని మెరుగ్గా చేసి సన్ టాన్, నల్ల మచ్చల్ని దూరం చేస్తుంది.

**ప్యాక్ ఎలా వేయాలంటే..** ముందుగా 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్‌ని ఓ కప్పులోకి తీసుకుని అందులోనే పావు టీ స్పూన్ పసుపు, అరకప్పు రోజ్ వాటర్ వేసి బాగా కలపండి. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి. దీనిని రోజు రాత్రి పడుకునే ముందు రాస్తే చర్మంపై ఉన్న మచ్చలు, ముడతలు తగ్గి స్కిన్ మెరుస్తుంది.

# గుడివాడ నియోజకవర్గంలో 100 రోజుల్లో నా మార్కు అభివృద్ధి చూపిస్తాను.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఎమ్మెల్యే రాముకు మర్యాదపూర్వకంగా కలిసిన గుడ్లవల్లేరు, నందివాడ మండలాల రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగులు..



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత.. మూడు నెలల్లోనే మొదటి విజయం సాధిస్తాను.. ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడ ప్రత్యేకతను చాటుతూ.. సమస్యలను పరిష్కరించి.. గుడివాడను అభివృద్ధి వైపు నడుపుతాను.. తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును గుడ్లవల్లేరు, నందివాడ మండలాల రెవెన్యూ శాఖ అధికారులు.. ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసారు. మండలాల్లోని గ్రామాల సమస్యలను అధికారులను ఎమ్మెల్యే రాము అడిగారు. సమస్యలు పెద్దగా లేవని కొందరు వీఆర్వోలు అనడంతో.. ఆశ్చర్యం వ్యక్తం చేసిన రాము. గతం.. గతః. గత ప్రభుత్వాల మాదిరి వ్యవహరించవద్దు.. గ్రామాల అభివృద్ధిలో కీలకమైన రెవెన్యూ శాఖ బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు. తన పర్యటనలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య.. వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఎమ్మెల్యే మాటలతో.. ఏకీభవిస్తూ గ్రామాల వారీగా సమస్యలను వీఆర్వోలు తెలియజేసారు. మనమందరం కలిసి.. మన గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని తనకు సన్నిహితుడు.. రాష్ట్ర ప్రభుత్వం నుండే కాక.. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుండి కూడా నిధులు తెస్తాను. నియోజకవర్గంలోని రెవెన్యూ అధికారులు.. గ్రామాల వారీగా సమస్యల నివేదికను రూపొందించండి.. ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా తక్షణ చర్యలు తీసుకుంటాం. రోడ్లు, వీధిలైట్లు.. ఇలా ప్రజల సమస్యలను పరిష్కరించి.. అభివృద్ధి వైపు వెళదాం. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధిలో రెవెన్యూ శాఖ పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు దారం నరసింహారావు, పలువురు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వైద్యశాలలకు ధీటుగా.. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను నిలుపుతాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రాము..
- చిన్న చిన్న కేసులను కూడా రిఫర్ చేయడం ఏంటని అధికారులను ప్రశ్నించిన..
- డిప్యూటేషన్ పై ఉన్న ప్రతి వైద్యుడును.. వైద్య చికిత్సలు అందించేందుకు రప్పిస్తా..





**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** శనివారం గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సందర్శించారు. ఎమ్మెల్యే హోదాలో తొలిసారిగా హాస్పిటల్ కు వచ్చిన.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు.. గౌరవ స్వాగతం పలికిన సూపరింటెంట్ ఇందిరా దేవి.. వైద్యులు. వైద్య శాఖ అధికారులు.. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము. హాస్పిటల్లో అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను సూపరింటెంట్ ఇందిరా దేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. హాస్పిటల్ లోని వివిధ వైద్య చికిత్సల విభాగాలకు వెళ్లి... అక్కడ అందుతున్న వైద్య సేవలు వివరాలను చికిత్స పొందుతున్న వారిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. అలాగే హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు.. ల్యాబ్.. ఇతర విభాగాలు ఎమ్మెల్యే రాము పరిశీలించారు. హాస్పటల్లో సిబ్బంది కొరత మరియు వసతుల కొరతపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే రాము అధికారులకు తెలిపారు. చిన్న చిన్న కేసులను కూడా.. విజయవాడ రిఫర్ చేయడం ఏంటని ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. ఎనిస్తీషియా వైద్యుడు అన్నివేళలా అందుబాటులో ఉండాలని.. ఎమ్మెల్యే రాము అధికారులకు చెప్పారు. గుడివాడ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంలో.. చేసే ప్రతి కార్యక్రమాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తానని వైద్యులకు భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా.. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటాం. అధికారులు నివేదిక ఇచ్చిన అనతి కాలంలోని.... వంద పడకల హాస్పిటల్ కి కావలసిన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు ధైర్యంగా వచ్చి.. సంతోషంగా తిరిగి వెళ్లే వాతావరణం కల్పిస్తాం. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల భవనాలు ఉన్న.. అందులో వైద్యులు లేకపోవడంతో ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. డిప్యుటేషన్ పై వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరిని గుడివాడ రప్పిస్తా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో.. హాస్పిటల్ వైద్య సేవలు మరింత విస్తృతం చేస్తాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మరియు లింగం ప్రసాద్ ఏరియా హాస్పిటల్ వైద్యులు... సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటం సాంగ్‌లో సానియా మీర్జా..హీరో ఎవరంటే..?




టెన్నిస్ స్టార్ సానియా మీర్జా వైవాహిక జీవితం విషాదాంతంగా ముగిసిన సంగతి అందరికి తెలిసిందే. సానియా మీర్జా తన 15 ఏళ్ల దాపంత్య జీవితానికి గుడ్ చెప్పింది. భర్త షోయబ్ మాలిక్ మరో పెళ్లి చేసుకోవడంతో .. అతనితో సానియా మీర్జా బంధం తెగిపోయినట్లు అయింది. షోయబ్ మాలిక్ పాకిస్థాన్‌కు చెందిన హీరోయిన్ సనా జావేద్‌ను వివాహం చేసుకున్నాడు. సనా జావేద్‌తో షోయబ్ మాలిక్ ఎఫైర్ పెట్టుకున్నాడని..ఆ కారణంగానే సానియా మీర్జాతో అతను దూరంగా ఉంటున్నాడనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆ వార్తలను నిజం చేస్తూ సనా జావేద్‌ను షోయబ్ పెళ్లాడాడు. ఇదిలా ఉంటే సానియా మీర్జా కూడా మరో పెళ్లి చేసుకోవడానికి రెడీ అవుతుందంటూ వార్తలొస్తున్నాయి. ఇదిలా ఉంటే సానియా మీర్జాకు బాలీవుడ్ సెలబ్రిటీలతో మంచి రిలేషన్ ఉంది. ఫరా ఖాన్, కరణ్ జోహార్, పరిణీతి చోప్రా , సాజిద్ ఖాన్ సహా చాలా మంది తారలు సానియాకు మంచి స్నేహితులు. గతంలో సినిమా ఆఫర్లు వచ్చినప్పటికి వాటిని ఆమె సున్నితంగా తిరస్కరించానని చెప్పుకొచ్చింది. తాజాగా కరణ్ జోహార్ చాట్ షో కాఫీ విత్ కరణ్ సీజన్‌లో ఫరా, సానియా కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకవేళ తాను టెన్నిస్ క్రీడాకారిణి కాకపోతే సినిమా ఇండస్ట్రీలో పని చేసేదాన్ని అని తెలిపింది సానియా. దీనిపై ఫరా మాట్లాడుతూ సానియా ఇప్పటివరకు చాలా పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్‌లను సానియా తిరస్కరించిందని తెలిపింది.ఫరా సోదరుడు తన సినిమాలో ఒక ఐటమ్ సాంగ్‌ను కూడా తనకు ఆఫర్ చేశాడని సానియా చెప్పింది. కానీ ఆ ఆఫర్ ను కూడా తిరస్కరించాను ఆమె తెలిపింది. ఎందుకు ఆ ఆఫర్‌ను అంగీకరించలేదని కరణ్ సానియాను ప్రశ్నించారు. టెన్నిస్ ప్లేయర్ కావడం వల్లే నటించలేదని సానియా వివరణ ఇచ్చింది. తనకు నటిగా లేదా గాయనిగా తెరపై కనిపించడానికి ఆసక్తి లేదు అని చెప్పుకొచ్చింది సానియా.

# విడుదలకు ముందే 'దేవర' సంచలన రికార్డ్




యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ తాజా చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తూ తెలుగు సినీ పరిశ్రమకు తొలిసారిగా పరిచయం అవుతోంది. అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఏప్రిల్ ఐదోతేదీన విడుదల కావాల్సి ఉన్న ఈ సినిమా రెండు భాగాలుగా రానుండటంతో మొదటి భాగం విజయ దశమికి వాయిదా పడింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదీని సెప్టెంబరు 27కు తేదీకి మార్చారు. దీనివల్ల ఓపెనింగ్ కలెక్షన్లతోపాటు సినిమా బ్లాక్ బస్టర్ అనే టాక్ వస్తే దసరా పండగకు వచ్చే సెలవులన్నీ బోనస్ అని చిత్ర బృందం అభిప్రాయపడుతోంది. సినిమా బ్లాక్ బస్టరే విడుదలకు ముందే దేవర సినిమా సంచలన రికార్డ్ ను నెలకొల్పింది. రిలీజ్ కు ముందే లాభాల్లోకి వెళ్లి నిర్మాతలను ఆనందంలో ముంచెత్తింది. ఈ చిత్రం నైజాం హక్కులను దిల్ రాజు దక్కించుకున్నారు. ఆయన దీనికోసం నిర్మాతలకు భారీగా ముట్టచెప్పినట్లు తెలుస్తోంది. తర్వాత హిందీ బెల్టులో కరణ్ జోహార్, అనిల్ తడాని దక్కించుకున్నారు. వీరిద్దరూ ఈ సినిమాను విడుదల చేస్తుండటంతో సినిమా బ్లాక్ బస్టర్ అయినట్లే అనే ఆనందంలో అభిమానులున్నారు. విదేశాల్లో కూడా దేవరను భారీగా విడుదల చేయాలని నిర్మాతలు యోచిస్తున్నారు. నిర్మాతల పంట పండింది ఓవర్సీస్ లో విడుదల చేసేందుకు చాలా సంస్థలు ముందుకొచ్చినప్పటికీ నిర్మాతలు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. నాన్ థియేట్రికల్ వ్యాపారం కూడా పూర్తయింది. ఓటీటీలో విడుదల చేసేందుకు నెట్ ఫ్లిక్స్ సంస్థ హక్కులను దక్కించుకుంది. దీనికోసం ఎంత కోట్ చేసింది అనే విషయం బయటకు రాలేదు. స్టార్ మా సంస్థ శాటిలైట్ హక్కులను తీసుకుంది. దేవర విడుదలకు ముందే లాభాల్లోకి వచ్చిందని, విజయ దశమికి వచ్చే కలెక్షన్లన్నీ బోనస్ అని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మిక్కిలినేని సుధాకర్, నందమూరి కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మించారు.

# అల్లు అర్జున్‌ను కాపాడటానికి రంగంలోకి దిగిన సుకుమార్



ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు అయింది దర్శకుడు సుకుమార్ పరిస్థితి. సుకుమార్ ఏదో అనుకుంటే మరేదో అయింది. పుష్ప-2 సినిమాతో నేషనల్ లేవల్లో క్రేజ్ సంపాదించాలని చూసిన ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతుగా నిలవడమే దీనికి కారణం.మెగా ఫ్యామిలీ అంతా కూడా పవన్ కల్యాణ్‌కు అండగా నిలిస్తే..ఒక్క అల్లు అర్జున్ మాత్రం వైసీపీ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించారు. నంద్యాల వైసీపీ అభ్యర్థి, తన స్నేహితుడు శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డికి మద్దతు ప్రకటించడమే కాకుండా..అక్కడి వెళ్లి మరీ ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో మెగా అభిమానులకు అల్లు అర్జున్ బద్ధ శత్రువుగా మారిపోయారు.మెగా వర్సెస్ అల్లు అభిమానుల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇటువంటి తరుణంలో అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప-2 సినిమా విడుదల దగ్గర పడుతోంది. పుష్ప -2పై మెగా అభిమానుల ప్రభావం కచ్చితంగా పడుతుంది. ఇప్పటికే సినిమా గురించి మెగా అభిమానులు నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. పుష్ప-2 సినిమా కోసం భారీగా ఖర్చు చేశారు నిర్మాతలు. సినిమా కలెక్షన్లకు రెండు తెలుగు రాష్ట్రాలు చాలా ముఖ్యం కావడంతో నిర్మాతల్లో ఇప్పుడు కొత్త భయం పట్టుకుంది.మెగా అభిమానులు సినిమాపై నెగిటివ్ టాక్ తీసుకువస్తే పరిస్థితి తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయని భావించిన చిత్ర యూనిట్ కీలక నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. అయితే ఇలాంటి క్రమంలోనే సుకుమార్ ఈ వేడి తగ్గే వరకు సినిమాని రిలీజ్ చేయకూడదని డిసైడ్ అయ్యారట. ఆగస్టు 15వ తేదీ ఈ సినిమా రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న న్యూస్ ప్రకారం ఈ సినిమాను డిసెంబర్‌కి వాయిదా వేసినట్టు ఓ వార్త వైరల్ అవుతోంది. దీంతో బన్నీ కెరియర్ కాపాడడానికి సుకుమార్ ఇలా చేస్తున్నాడని సినీ జనాలు చర్చించుకుంటున్నారు.

# మర్యాదపూర్వక కలయిక..



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** శనివారం రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రివర్యులు వై. సత్యకుమార్ యాదవ్ (ధర్మవరం బిజేపీ ఎమ్మెల్యే) గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడివాడ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ మరియు గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి గురించి చర్చించటం జరిగినది. ముందుగా నూతన అధ్యాయమైన ప్రజాసేవలో వారు దిగ్విజయంగా కొనసాగాలనీ నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామినేని వెంకటకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గవిర్నేని వెంకట రామారావు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు, అట్లూరి దిలీప్ కుమార్ లు గుడివాడ నియోజకవర్గం కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, కో-కన్వీనర్ అలజంగి ప్రభాకరరావు, గుడ్లవల్లేరు మండల బిజెపి అధ్యక్షులు వడ్లమూడి రవీంద్ర, లయన్ వై పి సి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమ సంఘం, గుడివాడ శాఖ వారిచే వృద్ధులపై వేధింపులు - నివారణ అవగాహన సదస్సు



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** స్థానిక జె.సీ. భవనము నందు కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ (రి.నెం. 652/99) గుడివాడ డివాజన్ శాఖ సర్వ సభ్య సమావేశము శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ వృద్ధుల -వేధింపులు -నివారణ అవగాహన కార్యక్రమము సంఘ అధ్యక్షుడు బొగ్గరపు తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది. సదరు సమావేశమునకు ముఖ్య అతిథులు ప్రముఖ అడ్వకేట్ నిడమర్తి రామయ్య విచ్చేశారు. ఈ క్రమంలో వృద్ధులపై వేధింపులు నివారణ అవగాహన గురించి సందేశము ఇచ్చినారు. ఆత్మీయ అతిథి పెద్దిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సంఘం ప్రారంభ విషయములు మరియు వృద్ధులు ఏ విధముగ వేధింపులకు గురికాబడుతున్నారో అట్టి వారికీ తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007 నందు ఫిర్యాదులు వచ్చిన వాటికి పరిష్కారము చూపబడు చున్నదని వివరించినారు. అధ్యక్షుడు తిరుపతయ్య ప్రారంభోపన్యాసము చేసినారు. ఈ సమావేశంలో పట్టణ ప్రముఖులు పోకూరి మోహానరావు, దండమూడి సీతారామస్వామి, తూంపుడి వెంకట నాగ సాంబశివరావు, చలువాది వెంకట మోహానరావు, సంఘం కార్యదర్శి చిన్నం గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో.. గుడివాడ లో టిడిపి విజయానికి.. మహిళామ్మ తల్లుల పాత్ర కీలకం: వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** అన్ని రంగాల్లో మహిళల ఉన్నతికి.. చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలిపిన మెప్మా ఆర్పీలు.. డ్వాక్రా సంఘాల మహిళలు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటుచేసిన విజయోత్సవ కేక్ కట్ ఎమ్మెల్యే రాము చేసారు. అనంతరం ఎమ్మెల్యే రామును సత్కరించిన ఆర్పీలు మరియు డ్వాక్రా సంఘాల మహిళలు. డ్వాక్రా సంఘాల మహిళలు తమ వినతులను ఎమ్మెల్యే రాముకు తెలియజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మహిళమ్మ తల్లుల ఆశీస్సులతోనే కూటమి పార్టీలు ఘనవిజయం సాధించాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం.. మహిలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి మరో లెక్క అనేలా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. టిడ్కో రుణాల మాఫీపై చంద్రబాబుతో మాట్లాడతా.. త్వరలో మంచి వార్త వింటారు అన్నారు. అలాగే మహిళల విజ్ఞప్తి మేరకు.. గుడివాడలో డ్వాక్రా భవన్ నిర్మాణానికి చర్యలు చేపడతానన్నారు. నా గెలుపులో.. చంద్రబాబు గెలుపులో మద్దతుగా నిలిచిన మహిళలమ్మ తల్లులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, పెద్ద సంఖ్యలో డ్వాక్రా సంఘాల మహిళలు మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# పూలమాలలు, శాలువాలు కు బదులుగా నోట్ పుస్తకాలు తేవాలంటూ సూచించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** తనకు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే ప్రజలు, ప్రముఖులు, అభిమానులు.. పూలమాలలు, శాలువాలు తీసుకురావద్దు.. నోట్ పుస్తకాలు తీసుకురావాలని ఎమ్మెల్యే వినిగండ్ల రాము సూచించారు. గుడివాడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన.. తనకు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే వారిలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు.. నోట్ పుస్తకాలు తీసుకురావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రధానంగా తనపై అభిమానంతో పార్టీ శ్రేణులు.. ప్రజానికం శాలువాలు.. పూల మాలలు.. జ్ఞాపికలు.. తీసుకువస్తు డబ్బులు వృధా చేసుకోవద్దు. పార్టీ శ్రేణులతో పాటుగా.. వివిధ రూపాల్లో తనకు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చేవారిలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు.. నోట్ పుస్తకాలు తీసుకురావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల.. ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,జూన్ 15 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలోని జగన్నాథపురం (పాటిమీద) వేంచేసియున్న శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 54వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లకు దేవస్థాన వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. గుడివాడలో ఎంతో విశిష్టత కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు.. స్వామి వారి ఆశీస్సులతో వైభవోపేతంగా జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన అన్నారు. గుడుల వాడగా ప్రసిద్ధిగాంచిన గుడివాడలో దేవాలయాల అభివృద్ధికి.. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో నటరాజన్ షణ్ముగం, వేద పండితులు వేదాంతం అప్పలాచారి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు దారం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన ఐటి పాలసీ తీసుకువస్తాం

- ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

**అమరావతి,జూన్ 15 (వార్తాప్రభ) :** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి), ఎలక్ట్రానిక్స్ శాఖపై మంత్రి లోకేష్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ ముఖ్య అధికారులతో మంత్రి నారా లోకేష్ శనివారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో కొత్తగా ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను రప్పించడానికి ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలి, ఇప్పటికే ఉన్న ఐటి కంపెనీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలు తదితర వివరాలను ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా వివరాలు సమర్పిస్తే ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పాలసీ తీసుకువస్తామని లోకేష్ చెప్పారు. విశాఖ ను ఐటి హబ్ గాను, తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగంలో పేరుగాంచిన అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రం పెట్టుబడులు పెట్టేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ ఎం.రమణారెడ్డి, ఎపి ఇన్నొవేషన్ సొసైటీ సిఇఓ టి.అనిల్ కుమార్, ఆర్టీజీఎస్ డైరక్టర్ చెరుకువాడ శ్రీరామ్, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188